అక్షర కలం తెలుగు దిన పత్రికలో
వదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు సంప్రదించండి
ప్రచురించబడును. 93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 326 | 05-01-2026 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## రేవంత్ రెడ్డి ఒక
# అజ్ఞాని

- కాంగ్రెస్ నేతలను ఎన్నిసార్లు ఉరితీయాలో..
- నదీ జలాల్లో తెలంగాణకు కాంగ్రెస్ తీవ్ర అన్యాయం
- రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు
- బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి మాట తప్పినందుకు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ నేతలను ఎన్నిసార్లు ఉరితీయాలో తెలియదన్నారు. ఉరిశిక్షల గురించి మాట్లాడుతున్న రేవంత్‌ను, రాహుల్ గాంధీని ముందుగా ఉరి తీయాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అశోక్ నగర్ అడ్డా మీద 2లక్షల ఉద్యోగాలిస్తామని మాట తప్పినందుకు రాహుల్ గాంధీని ఉరితీయాలని వ్యాఖ్యానించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు రాహుల్ గాంధీని ఉరితీయాలన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి మాట తప్పినందుకు రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని కామారెడ్డిలో ఉరితీయాలన్నారు. సర్వభ్రష్ట ప్రభుత్వానికి అధినేత రేవంత్ ముఖ్యమంత్రి అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

వార్త 2లో

## ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి,
# సంక్షేమం రెండు కళ్లు

- ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు
- ప్రతి హామీని నెరవేరుస్తాం
- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

ఖమ్మం జిల్లా, అక్షరకలం ప్రతినిధి

**ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దతండాలో రూ.14 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ( వ్యాఖ్యానించారు. ఇవాళ(ఆదివారం) ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ టెంపుల్ సిటీ చిన్నతండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.**

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. పేదవారికి భద్రత కల్పించాలని అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని భోజనం పెట్టిందని ఆరోపణలు చేశారు. తమ ఇందిరమ్మ ప్రభు త్వంలో మెస్ చార్జీలతో పాటు కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షమం రెండు కళ్లలా చేసుకుంటూ పోతున్నామని చెప్పు కొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా బొమ్మలు చూపించమని చెప్పుకొచ్చారు. ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.






## ఫోన్ ట్యాపింగ్ కేసులో నవీన్ రావును ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తు వేగాన్ని సిట్ అధికారులు పెంచారు. ఈ కేసులో ఎమ్మెల్సీ నవీన్ రావను ఆదివారం సిట్ అధికారులు విచారి స్తున్నారు. దాదాపు నాలుగు గంటలుగా ఆయన విచారణ కొనసాగుతోంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక పరికరాలు (డివైజ్‌లు)లు ఉపయోగించి.. అప్పటి ప్రతిపక్షనేతలు, వారి కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయించారంటూ నవీన్ రావులపై ఆరోపణలు వెల్లువెత్తాయి.అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీలోని పలువురి అగ్రనేతలతో నవీన్ రావుకు దగ్గర సంబంధాలు ఉన్నట్లు సమాచారం.

## అసెంబ్లీ సాక్షిగా
# అన్నీ అబద్ధాలే

**కాంగ్రెస్ చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు
ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్ట కథలు
పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్
మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**




సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అన్నీ అబద్ధాలే చెబుతున్నారని ఆరోపించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు. కృష్ణా జలాల అంశంపై ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో పీపీటీ ఇచ్చారాయన. ఈ సం దర్భంగా మాట్లాడిన హరీష్ రావు.. కాంగ్రెస్ చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా అన్నీ అబద్ధాలే చెబుతున్నారన్నారు. ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్ట కథలు చెప్పారంటూ విమర్శించారు.

వార్త 2లో

2

## పోలీసు అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు



సెర్చ్ వారెంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఎక్కడదని ప్రశ్నించిన హైకోర్టు
ఏ నిబంధనలు, ఏ జీవో ఆధారంగా చేస్తున్నారో వివరాలు సమర్పించాలన్న హైకోర్టు

## మదురో అరెస్టు వేళ కొలంబియా
# అధ్యక్షుడికి ట్రంప్ వార్నింగ్

2

- మదురోకు పట్టిన గతి చూశారు కదా అని హెచ్చరిక
- అమెరికాలోకి మాదకద్రవ్యాలు పంపిస్తే ఎవరికైనా అదే గతి
- కొలంబియాలోని డ్రగ్ లేబరేటరీలపై దాడులు చేస్తామంటూ పరోక్ష హెచ్చరిక






## రేవంత్ పాలనలో పాలమూరు ప్రజలకు నిరాశే మిగిలింది: ఎంపీ రఘునందన్

రెండేళ్ల తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ లోక్‌సభ సభ్యుడు ఎం. రఘునందన్ రావు జోస్యం చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే పాలమూరు ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీలో చర్చలను వ్యక్తిగత దూషణలకు తావు లేకుండా సబ్జెక్టు మీదనే జరపాలంటూ అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఆయన సూచించారు.



2

## మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన.. చర్చలతోనే పరిష్కారమని సూచన

వెనిజులాలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అమెరికా డెల్టా దళాలు శనివారం అరెస్ట్ చేశాయి. వెనిజులాలోని ఓ సైనిక స్థావరంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం వారిని యుద్ధనౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించాయి. మదురోపై అమెరికా తీవ్రమైన నార్కో టెర్రరిజం ఆరోపణలు మోపింది.

## హరీశ్ పార్టీలో సొంతంగా
# గ్రూపు తయారు చేస్తున్నారు

- మాజీ మంత్రి హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు
- ఒక్క మాటకే అసెంబ్లీని బహిష్కరించడం సరికాదని వ్యాఖ్య
- కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శ
- కర్ణాటక ప్రాజెక్టులపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్




తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సూర్యాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బహిష్క రణ నిర్ణయంపై హరీశ్ రావును లక్ష్యంగా చేసుకున్నారు. వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక మాట అన్నందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తారా అని కవిత ప్రశ్నించారు.

# రేవంత్ రెడ్డి ఒక అజ్ఞాని

కాంగ్రెస్ నేతలను ఎన్నిసార్లు ఉరితీయాలో..

నదీ జలాల్లో తెలంగాణకు కాంగ్రెస్ తీవ్ర అన్యాయం

రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు

బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి మాట తప్పినందుకు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ నేతలను ఎన్నిసార్లు ఉరితీయాలో తెలియదన్నారు. ఉరిశిక్షల గురించి మాట్లాడుతున్న రేవంత్‌ను, రాహుల్ గాంధీని ముందుగా ఉరి తీయాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అశోక్ నగర్ అడ్డా మీద 2లక్షల ఉద్యోగాలిస్తామని మాట తప్పినందుకు రాహుల్ గాంధీని ఉరితీయాలని వ్యాఖ్యానించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు రాహుల్ గాంధీని ఉరితీయాలన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి మాట తప్పినందుకు రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని కామారెడ్డిలో ఉరితీయాలన్నారు. సర్వభ్రష్ట ప్రభుత్వానికి అధినేత రేవంత్ ముఖ్యమంత్రి అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి ఒక్క భాషే వచ్చని.. తమకు మూడు నాలుగు భాషల్లో తిట్టుడు వచ్చంటూ వార్నింగ్ ఇచ్చారు కేటీఆర్. సీఎం రేవంత్ రెడ్డికి కి మధ్య తేడా తెలియదని ఎద్దేవా చేశారు. బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు తేడా తెలవదని విమర్శించారాయన. రేవంత్ రెడ్డి ఒక అజ్ఞాని అని.. ఆయనను ఉష్ట్రపక్ష అని అభివర్ణించారు. నదీ జలాల్లో తెలంగాణకు కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. 65 ఏళ్ల కాంగ్రెస్, 17ఏళ్ల రేవంత్ పాత బాస్ చంద్రబాబు నాయకత్వంలో రేవంత్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని అన్నారు. తెలంగాణకు జరిగిన ద్రోహానికి కాంగ్రెస్ ప్రధాన కారణంగా పేర్కొన్నారు కేటీఆర్.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నవీన్ రావును ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తు వేగాన్ని సిట్ అధికారులు పెంచారు. ఈ కేసులో ఎమ్మెల్సీ నవీన్ రావను ఆదివారం సిట్ అధికారులు విచారి స్తున్నారు. దాదాపు నాలుగు గంటలుగా ఆయన విచారణ కొనసాగుతోంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక పరికరాలు (డివైజ్‌లు)లు ఉపయోగించి.. అప్పటి ప్రతిపక్షనేతలు, వారి కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయించారంటూ నవీన్ రావులపై ఆరోపణలు వెల్లువెత్తాయి.అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీలోని పలువురి అగ్రనేతలతో నవీన్ రావుకు దగ్గర సంబంధాలు ఉన్నట్లు సమాచారం. ఈ ట్యాపింగ్ కేసులో గత ప్రభుత్వంలో ఎస్ఐబీ అధికారులను ఈ నవీన్ రావు ఎలా ఉపయోగించుకున్నారనే అంశంపై ఆయనను సిట్ అధికా రుల బృందం ప్రశ్నిస్తోంది. ఎక్కడెక్కడ పరికరాలు ఏర్పాటు చేసి.. ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడ్డారనే అంశంపై ఆయన నుంచి సిట్ అధికారులు కూపీ లాగుతున్నారు. అలాగే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతోపాటు ఇదే కేసులో అరెస్టయిన మాజీ ఎస్ఐబీ అధికారులతో ఉన్న సంబంధాల గురించి నవీన్ రావు నుంచి సిట్ అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసుల బాధితులైన పలువురు రాజకీయ నేతల స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి సారి నవీన్ రావు స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేస్తున్నారు. నవీన్ రావు స్టేట్‌మెంట్ ఆధారంగా మరికొందరు బీఆర్ఎస్ ముఖ్య నేతలను సిట్ అధికారులను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# రేవంత్ పాలనలో పాలమూరు ప్రజలకు నిరాశే మిగిలింది: ఎంపీ రఘునందన్

సంగారెడ్డి,

రెండేళ్ల తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ లోక్‌సభ సభ్యుడు ఎం. రఘునందన్ రావు జోస్యం చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే పాలమూరు ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీలో చర్చలను వ్యక్తిగత దూషణలకు తావు లేకుండా సజ్జిష్టు మీదనే జరపాలంటూ అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఆయన సూచించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ఐబీ గెస్ట్ హౌస్‌లో బీజేపీ నియోజకవర్గం ముఖ్య నేతల సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డితోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. శాసనసభలో పాలమూరు, కృష్ణా జలాలపై మాట్లాడకుండా ఒకరిపై ఒకరు తిట్టుకోవడానికే సరిపోతుందంటూ అధికార, విపక్ష పార్టీలపై మండిపడ్డారు. అసెంబ్లీలో బీఆర్ఎస్.. కాంగ్రెస్‌ను తిట్టడం, కాంగ్రెస్ బీఆర్ఎస్ తిట్టడమే తప్ప.. చిత్తశుద్ధితో చర్చ జరగడం లేదన్నారు. వలస జిల్లాగా ఉన్న పాలమూరుకు పదేళ్ల పాలనలో బీఆర్ఎస్, రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఏదో చేస్తాడని నమ్మిన ప్రజలకు నిరాశే మిగిలిందని వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు పార్టీలు.. నష్టం చేస్తూనే ఉన్నాయన్నారు. ఈ రెండు పార్టీలకు విజన్ లేదని చెప్పారు. ప్రతి చేనుకు నీరు.. ప్రతి చేతికి పని లక్ష్యంతో బీజేపీ నదుల అనుసంధానం పేరిట దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం నువ్వెంత తిన్నావు, నేనెంత తినాలే అనే ధ్యాసలోనే ఉన్నారన్నారు. శాసన సభలో ఓ మంత్రి పవర్ ప్రజంటేషన్ ఇస్తే ప్రతిపక్ష నేత మరో ప్రజంటేషన్ ఇస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను మభ్య పెట్టడమే తప్ప కృష్ణా జలాల పంపిణీ, పాలమూరు విషయంలో నాటి బీఆర్ఎస్‌కు నేటి కాంగ్రెస్‌కు తేడా లేదని వివరించారు. ఈ రెండు పార్టీల సీఎంలు పాలమూరు ప్రజలను వంచించి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా 20 మంది ఎమ్మెల్యేలు లేకపోవడం విడ్డూరమని ఎంపీ రఘునందన్ పేర్కొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా అన్నీ అబద్ధాలే

కాంగ్రెస్ చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు

ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్ట కథలు

పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అన్నీ అబద్ధాలే చెబుతున్నారని ఆరోపించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు. కృష్ణా జలాల అంశంపై ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో పీపీటీ ఇచ్చారాయన. ఈ సం దర్భంగా మాట్లాడిన హరీష్ రావు.. కాంగ్రెస్ చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా అన్నీ అబద్ధాలే చెబుతున్నారన్నారు. ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్ట కథలు చెప్తున్నారంటూ విమర్శించారు. రాజకీయాల కోసం తాము పీపీటీ ఇవ్వడం లేదన్నారు. ఫజల్ అలీ కమిషన్ చెప్పినా వినకుండా ఆంధ్రాలో కలిపి.. తెలంగాణకు ద్రోహం చేశారంటూ కాంగ్రెస్ నాయకుల తీరును తులనాడారు హరీష్ రావు. పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ అని హరీష్ విమర్శించారు. నల్లగొండ జిల్లాకు మరణశాసనం రాసింది కూడా కాంగ్రెస్సే అని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనూ కాంగ్రెస్ అన్యాయం చేసిందన్నారు. 11వ షెడ్యూల్‌లో పాలమూరు-రంగారెడ్డి పెట్టలేదని చెప్పారాయన. రూ.200 కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కొన్ని ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని హరీష్ రావు వివరించారు. సొంత ప్రాంతానికే రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు.

# పోలీసు అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

సెర్చ్ వారెంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఎక్కడదని ప్రశ్నించిన హైకోర్టు

ఏ నిబంధనలు, ఏ జీవో ఆధారంగా చేస్తున్నారో వివరాలు సమర్పించాలన్న హైకోర్టు

తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



తెలంగాణలో పోలీసుల చర్యలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పోలీస్ అసిస్టెంట్ కమిషనర్, కమిషనర్ స్థాయి అధికారులు తమంతట తాముగా సెర్చ్ వారంట్లు జారీ చేస్తుండటాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ మోహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. సెర్చ్ వారంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఎక్కడిదని హైకోర్టు ఈ సందర్భంగా ప్రశ్నించింది. పిటిషనర్ విజయగోపాల్ వ్యక్తిగత హోదాలో వాదనలు వినిపిస్తూ.. సీఆర్పీసీ సెక్షన్ 93, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 47ను పోలీసులు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్లకు మాత్రమే ఉన్న అధికారాలను వినియోగిస్తూ కార్డన్ అండ్ సెర్చ్ పేరుతో తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. నేరస్థులు, అక్రమ వలసదారుల కోసం అంటూ సెర్చ్ వారంట్ లేకుండానే ఇళ్లలోకి ప్రవేశించి గుర్తింపు పత్రాలు అడుగుతున్నారని ఆరోపించారు. వాదనలు విన్న ధర్మాసనం, సీఆర్పీసీ లేదా బీఎన్ఎస్ఎస్‌లోని ఏ నిబంధనలు, జీవోల ఆధారంగా పోలీసులు సెర్చ్ వారంట్లు జారీ చేస్తున్నారో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ప్రజాభద్రత నిమిత్తం పోలీసులు చేస్తున్న కృషిని అభినందించాల్సిందేనని వ్యాఖ్యానిస్తూ.. సెర్చ్ వారంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఉందా లేదా అన్న అంశంపై ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# మదురో అరెస్టు వేళ కొలంబియా అధ్యక్షుడికి ట్రంప్ వార్నింగ్

మదురోకు పట్టిన గతి చూశారు కదా అని హెచ్చరిక

అమెరికాలోకి మాదకద్రవ్యాలు పంపిస్తే ఎవరికైనా అదే గతి

కొలంబియాలోని డ్రగ్ లేబరేటరీలపై దాడులు చేస్తామంటూ పరోక్ష హెచ్చరిక

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్టు చేసి అమెరికాకు తరలించిన నేపథ్యంలో పొరుగునే ఉన్న కొలంబియాకు కూడా అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. మాదకద్రవ్యాలను అమెరికాలోకి డంప్ చేసే వారు ఎవరైనా సరే వారికి ఇదే గతి పడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రోను ఉద్దేశించి ట్రంప్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. 'మదురో తన దేశంలో కొకైన్ తయారుచేసి అమెరికాకు పంపించాడు.అమెరికన్లను మత్తులో ముంచేయ్యాలని చూశాడు. ఇప్పుడు మదురోకు పట్టిన గతి చూశారు కదా. మా దేశంలోకి అక్రమంగా మాదకద్రవ్యాలు పంపించేవారికి ఇదే గతి పడుతుంది' అని ట్రంప్ స్పష్టం చేశారు. కొలంబియా కూడా మాదకద్రవ్యాలను తయారుచేసి అమెరికాలోకి డంప్ చేస్తోందని ట్రంప్ ఇటీవల ఆరోపించారు. ఈ నేపథ్యంలో కొలంబియాలోని డ్రగ్స్ తయారీ లేబరేటరీలపై దాడులు చేసే అంశాన్ని కొట్టిపారేయలేమని చెప్పారు.

## వెనెజువెలాపై దాడిని ఖండించిన పెట్రో..

వెనెజువెలా రాజధాని కరాకస్ పై అమెరికా బలగాల దాడులను కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఖండించారు. ఈ చర్య లాటిన్ అమెరికా సార్వభౌమ మాధికారంపై జరిగిన దాడేనని విమర్శించారు. ఇది హ్యూమానిటేరియన్ క్రైసిస్ కు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, యాంటీ డ్రగ్ స్ట్రాటజీలో భాగంగా అమెరికా ఇటీవల కరీబియన్ సముద్రంలో తన నౌకలను మోహరించిన విషయం తెలిసిందే. ఈ చర్యను విమర్శించిన పెట్రో.. కొలంబియాలోని డ్రగ్స్ తయారీ లేబరేటరీలపై దాడులు చేస్తామంటూ ట్రంప్ చేసిన పరోక్ష హెచ్చరికలను కూడా ఆక్షేపించారు. కొలంబియా భూభాగంపై దాడులు జరపడమంటే ఆక్రమణకిందే చూస్తామని పెట్రో స్పష్టం చేశారు.

# మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన.. చర్చలతోనే పరిష్కారమని సూచన

వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసిన అమెరికా సైన్యం

నార్కో టెర్రరిజం ఆరోపణలపై విచారణకు న్యూయార్క్‌కు తరలింపు

తాత్కాలిక అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ నియామకం

వెనిజులా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం

చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

వెనిజులాలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అమెరికా డెల్టా దళాలు శనివారం అరెస్ట్ చేశాయి. వెనిజులాలోని ఓ సైనిక స్థావరంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం వారిని యుద్ధనౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించాయి. మదురోపై అమెరికా తీవ్రమైన నార్కో టెర్రరిజం ఆరోపణలు మోపింది. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, భారీ పరిమాణంలో కొకైన్‌ను అమెరికాకు తరలించారని ఫెడరల్ కోర్టుల్లో అభియోగాలు దాఖలు చేశారు. 1999 నుంచి 2025 వరకు సాగిన ఈ అక్రమ రవాణాకు మదురో నాయకత్వం వహించారని యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించారు. ఈ కేసులో మదురో భార్య, కుమారుడితో పాటు పలువురు ఉన్నతాధికారుల పేర్లను కూడా చేర్చారు. ప్రస్తుతం మదురో న్యూయార్క్‌లోని ఫెడరల్ జైలులో ఉన్నారు.మదురో అరెస్ట్ నేపథ్యంలో వెనిజులా సుప్రీంకోర్టు ఆదివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ పరిపాలనలో అంతరాయం కలగకుండా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమించింది. దేశ సమగ్రత, పరిపాలనా కొనసాగింపునకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోర్టు పేర్కొంది.

## వెనిజులా పరిణామాలపై భారత్ ఆందోళన

ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనిజులాలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపింది. సంబంధిత పక్షాలన్నీ చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. కరాకస్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

# వెనిజులాకు నెల రోజుల ఉచిత ఇంటర్నెట్.. ఎలాన్ మస్క్ కీలక ప్రకటన

వెనిజులా ప్రజలకు ఎలాన్ మస్క్ ఉచిత ఇంటర్నెట్ కానుక

నెల రోజుల పాటు స్టార్‌లింక్ సేవలు ఫ్రీ

అధ్యక్షుడు మదురో అరెస్ట్ నేపథ్యంలో మస్క్ కీలక నిర్ణయం

మదురో లేకపోవడంతో వెనిజులా అభివృద్ధి చెందుతుందన్న మస్క్

మదురో ప్రభుత్వ విధానాలను గతంలోనూ విమర్శించిన బిలియనీర్

టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ వెనిజులా ప్రజలకు భారీ ఊరట కల్పిస్తూ కీలక ప్రకటన చేశారు. దేశంలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో, ప్రజలకు నిరంతరా యంగా ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించేందుకు నెల రోజుల పాటు స్టార్‌లింక్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. వెనిజులా ప్రజలకు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో వెల్లడించారు. అమెరికా సైనిక చర్యలో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో పట్టుబడిన కొద్దిసేపటికే మస్క్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. మదురో అరెస్ట్‌ను స్వాగతించిన మస్క్, ఆయన పాలన ముగియడంతో ఇకపైనా వెనిజులా అభివృద్ధి పథంలో పయనించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. వెనిజులా ఇప్పుడు శ్రేయస్సును పొందగలదు అని స్పానిష్ భాషలో వ్యాఖ్యానించారు. లో-ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ల ద్వారా పనిచేసే స్టార్‌లింక్ నెట్‌వర్క్, దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొన్న ఈ సమయంలో కనెక్టివిటీ సమస్యలు లేకుండా చూస్తుంది. ఫిబ్రవరి 3 వరకు ఈ ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయి. మదురో ప్రభుత్వంపై మస్క్ మొదటి నుంచి తీవ్ర విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఆయన స్పందన ఎవరినీ ఆశ్చర్యపరచలేదు. మదురో ప్రభుత్వ విధానాల వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని ఆయన చాలాకాలంగా ఆరోపిస్తున్నారు. 2024 ఎన్నికల సమయంలో ప్రతిపక్షానికి బహిరంగంగా మద్దతు పలికిన మస్క్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ప్రతిపక్ష నేత మారియా కొరినా మచాడోకు అండగా నిలిచారు. సహజ వనరులు పుష్కలంగా ఉన్న వెనిజులా, సరైన నాయకత్వం లేకపోవడం వల్లే అభివృద్ధికి దూరమైందని మస్క్ గతంలో పలుమార్లు పేర్కొన్నారు.

# హరీశ్ పార్టీలో సొంతంగా గ్రూపు తయారు చేస్తున్నారు

మాజీ మంత్రి హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు

ఒక్క మాటకే అసెంబ్లీని బహిష్కరించడం సరికాదని వ్యాఖ్య

కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శ

కర్ణాటక ప్రాజెక్టులపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సూర్యాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయంపై హరీశ్ రావును లక్ష్యంగా చేసుకున్నారు. వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక మాట అన్నందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తారా అని కవిత ప్రశ్నించారు. ఆ అంశంపై వాకౌట్ చేసి, మళ్లీ సభకు రావొచ్చు కదా? బీఆర్ఎస్‌లో హరీశ్ ఓ గ్రూపును తయారు చేస్తున్నారు. బయట సభలు పెడుతూ చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని వదులుకోవడం సరైంది కాదు అని ఆమె వ్యాఖ్యానించారు. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని, ఆయన నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేని సభలో కృష్ణా జలాలపై ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. గత ప్రభుత్వాన్ని నిందించడంపై ఉన్న శ్రద్ధ, కృష్ణా నీటి వాటాలపై చర్చ జరపడంలో లేదని విమర్శించారు. తెలంగాణకు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక చేపడుతున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను రద్దు చేయాలని, ఆల్మట్టి డ్యాం ఎత్తు తగ్గించాలని



అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా నీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆమె ప్రశ్నించారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

### పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**హైదరాబాద్**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకూ ప ఎరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకున్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది.ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే... ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది. పై అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది. హెచ్‌సీయూ, పటాన్‌చెరు, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల్లో 6-8 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.తెలంగాణలో జనవరి రెండో వారం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీలు, ఆపైన నమోదవుతాయని వాతావరణ వివరాలు, ముందస్తు అంచనాలు అందించే 'స్కైమెట్ ' వెబ్‌సైట్ అంచనా వేసింది. మరో వాతావరణ వెబ్‌సైట్ ఆక్యువెదర్.. జనవరి తొలివారం తర్వాత చలి నుంచి ఉపశమనం ఉంటుందని, నెలాఖరుకల్లా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18-19 మధ్యకు చేరుతాయని పేర్కొంది. ఈనెల 31వరకు తీవ్రమైన చలి పరిస్థితులు కొనసాగుతాయని.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరో 3-4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ నిపుణులంతా చెబుతున్నారు. సాధారణంగా 12 డిగ్రీలకుపైన ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కాంక్రీటు గోడలు, శ్లాబులు ఆ చల్లదనానికి పెద్దగా ప్రభావితం కావు. అంతకన్నా ఎంత తగ్గుతూ పోతే.. అంతగా చల్లబడి, 'ప్రభావం అంతగా పెరుగుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు 8, 9 డిగ్రీలకు తగ్గిపోతే... గోడలు, శ్లాబు నుంచి తర్వాతి రోజంతా చల్లదనం వెలువడుతూనే ఉంటుంది. దానితో బయటికంటే ఇంట్లో చలి ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది వానలు ఎక్కువగా కురవడం, ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. గత పదేళ్లలో అతి తక్కువ కనిష్ఠ ఉష్ణోగ్రతలు, ఎక్కువ రోజులు కొనసాగడం ఈసారే చూస్తున్నాం. మరో 10 రోజుల వరకు చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉంది. సంక్రాంతి తర్వాత రాత్రిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం 15 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటోంది.

# రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

### జంతుబలులతో ఉన్మాదం

### బర్త్‌డే రోజు ఇదేనా చేసేది

### ఏ ఒక్కరినీ జగన్ ఎందుకు మందలించలేదు

### రాజకీయం ముసుగులో ఉన్మాదం సహించేది లేదు

### హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక

**అమరావతి,**

రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా శ్రేణులు ఏం చేసినా.. ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. రాజకీయాలను అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలని అనిత సూచించారు. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి.. నరుకుతాం.. చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్



చెప్పలేరా అని నిలదీసారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా అని అనిత మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ మూకా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ మూతా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హోంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

# గ్రేటర్ విజయవాడ, తిరుపతిలకు బ్రేక్

### సాంకేతిక కారణలాతో కొతకాలం వాయిదా

### పురపాలకశాఖ మంత్రి నారాయణ వెల్లడి

**అమరావతి,**

తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఉండటంతో ఈ విషయంపై చర్చించలేదని



తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డీలిమిటేషన్ చేయకూడదనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి పక్రియను కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(శనివారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు మంత్రి నారాయణ. ఈ సమావేశంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. మరోసారి సమావేశమై గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. జరీబు, నాన్ జరీబు భూములపై రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని వ్యాఖ్యానించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. రాజధాని రైతులకు రిటర్నబుల్ ఎ÷-లాట్స్‌లో 42మంది మార్పులు కోరారని తెలిపారు. రిటర్నబుల్ ఎ÷-లాట్ మార్చుకోవాలనుకునే అన్నదాతలు దరఖాస్తు చేసుకుంటే వాటిని మారుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

### నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం

### నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్

### మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు

### సీఎం చంద్రబాబు కీలక సూచనలు

**అమరావతి,**

:జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రజాభిప్రాయానికే పెద్దపీట వేశారు. జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పు చేర్పులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈరోజు సమావేశంలో 927 అభ్యంతరాలు, సూచనలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్, మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 31న తుది నోటిఫికేషన్‌ను ఏపీ సర్కార్ జారీ చేయనుంది. అయితే, జిల్లాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను నవంబరు 27వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నెల రోజుల పాటు అభ్యంతారాలను స్వీకరించింది. అయితే శనివారంతో గడువు ముగుస్తోంది. ప్రాథమిక నోటిఫికేషన్ అనంతరం వ్యక్తమైన అభ్యంతరాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా రాజంపేటను కడపలో కలిపి, రాయచోటిని మదనపల్లిలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక సమాలోచనలు చేసింది. ఇప్పటికే ప్రకటించిన మూడు జిల్లాలతో 29 వరకు జిల్లాల సంఖ్య పెరగాల్సి ఉంది. తాజా ప్రతిపాదనలతో 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన రాయచోటిని మదనపల్లిలో కలిపే దిశగా సమావేశంలో చర్చ జరిగింది. ఇప్పటికే ప్రకటించిన 3జిల్లాలపై అభ్యంతరాలు, ప్రతిపాదనలపై సమీక్షించారు సీఎం. దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో.. పొదిలిని ఒంగోలు జిల్లాలో కలిపితే ఎలా ఉంటుందని చర్చించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రైల్వే కోడూరును తిరుపతిలో కలిపే అంశంపై కసరత్తు చేశారు. రేపు(ఆదివారం) మరోసారి సమావేశమై ఎల్లుండి మంత్రివర్గం ముందుకు ప్రతిపాదనలు తీసుకురానుంది

# పోటీచేయడం అలవాటు చేసుకోవాలి

### గెలుపోటములు సహజమైనవని గుర్తించాలి

### కార్యకర్తలతో భేటీలో పవన్ కళ్యాణ్

**జగిత్యాల**

జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపు,ఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించిందని చెప్పారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టకాలాల్లో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని అన్నారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని తెలిపారు. వ్యక్తిగతంగా ఎవ్వరూ తనకు శత్రువులు కాదని స్పష్టం చేసిన పవన్ కళ్యాణ్, తమ పోరాటం వ్యక్తులపై కాదని, పాలసీ ప్రకారమే జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే తాము రాజకీయాల్లో పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని అన్నారు. చివరగా వంద మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్న పవన్ కళ్యాణ్, జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

# గుంటూరు వేదికగా ప్రపంచ తెలుగు మహాసభలు

**గుంటూరు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం మూడో ప్రపంచ తెలుగు మహాసభలు-2026 గుంటూరు జిల్లాలో జరగనున్నాయి. జనవరి 3, 4, 5 తేదీల్లో జరిగే ఈ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్‌హెచ్-16 పక్కనే ఉన్న శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఈ వేడుకలకు ఆతిథ్యమివ్వనుంది. ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమంగా నామకరణం చేశారు. ప్రజా గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ గత కొన్ని నెలలుగా మహాసభలను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. 40 దేశాలకు చెందిన 62 తెలుగు సంఘాలకు ఇప్పటికే ఆహ్వానాలు పంపగా తాము తప్పక పాల్గొంటామని ఆయా అసోసియేషన్‌లు సమాచారం పంపాయి. మూడు రోజుల పాటు మొత్తం 22 సాహితి సదస్సులు జరుగుతాయి. 4వ తేదీన ఉత్తరాఖండ్ నుంచి వచ్చే ఆదిశంకర పీఠాధిపతుల ప్రవచనం ఉంటుంది. నాలుగు రాష్ట్రాల గవర్నర్లు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఎన్టీఆర్ పేరిట ప్రధాన వేదిక ఏర్పాటు చేశారు. మూడు రోజుల్లో లక్ష మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

# మళ్లీ యూరియా కష్టాలు మొదలు

### చల్లటి చలిలో క్యూలు కడుతున్న రైతులు

**వరంగల్,**

:ఎరువుల కష్టాలు తీరడం లేదు. యాప్ వచ్చినా యూరియా కష్టాలు షరామామూలు అన్నట్లుగా సాగుతున్నయి. చల్లని చలిలో రైతులు క్యూలో చెప్పులు, కర్రలు పెట్టి పడిగాపులు పడుతున్నారు. పలు గ్రామాల్లో రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. యూరియా ఇప్పించండని వేడుకుంటున్నారు. వానకాలంలో యూరియా కోసం గంటల తరబడి క్యూలోనే ఉన్న అన్నదాతలకు 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్'తో చిక్కుల్లోకి నెట్టింది. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాల్సింది పోయి, ఎరువుల కష్టాలను మరింత ఎక్కువ చేసేలా రూపొందించిన యాప్ అందుబాటుల ోకి తెచ్చింది.ఈ యాప్‌ను ప్రారంభించిన తొలిరోజునే పనిచేయకపోవడం గమనార్హం. దీంతో రైతులకు యాసంగిలో కష్టాలు తప్పేలా లేవనే వాదనలు వినిపిస్తున్నాయి. అసలే అంతంత మాత్రం చదువులతో సేద్యం చేసుకుంటున్న రైతన్నకు మొబైల్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవాలంటే కత్తి మీద సాములాంటిదేనని పేర్కొంటున్నారు. గతంలో ఇచ్చినట్లే ఎరువులను పాత పద్ధతిలోనే ఇవ్వాలని రైతులు కోరుతుతన్నారు. ఫోన్ల గురించి మాకు తెలియదు. మేము ఇప్పటికీ చిన్న ఫోన్లనే వాడుతున్నం. ఎప్పుడు, ఎలా బుక్ చేసుకోవాలో మాకు తెలియదు. వానకాలంలో ఇచ్చినట్లు గోదాంలో పైసలు కట్టి తీసుకపోయినట్లు ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నారు.సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ చాలా మంది రైతుల వద్ద ఆండ్రాయిడ్ ఫోన్లు లేవు. ఇప్పటికీ కీ ప్యాడ్ ఫోన్లనే ఉపయోగిస్తున్నారు. ఒకవేళ ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్నా యాప్‌లో ఎరువులు బుక్ చేయడం , ఓటీపీలు చెప్పడంపై ఏ మాత్రం అవగాహన లేదు. ఈసారి యాసంగికి కూడా కష్టాలు తప్పేలా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. చాలా మంది రైతులకు ఎరువుల షాపుల పేర్లు కూడా తెలియని పరిస్థితి. యాప్‌లో ఎరువులను బుక్ చేసుకుంటే ఊరు, దుకాణం పేరు నమోదై ఉంటుంది. ఏ షాపు పేరు బుక్ చేస్తే అదే దుకాణానికి వెళ్లి ఐటీ నంబర్ చెబితేనే ఎరువులు ఇస్తారు. లేకపోతే ఎరువులు తీసుకోవడం కుదరదు. అది 15 రోజులు దాటితే ఎరువుల బుకింగ్ క్యాన్సిల్ అవుతుంది. ఇలాంటి సమస్యలను రైతులు ఎలా అధిగమిస్తారని, లేక పాత పద్ధతిని ఎంచుకుంటారా అనేది వేచిచూడాలిమరి. పంటల వివరాలు నమోదు చేసుకొని రైతులకు సాగుపై అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ శాఖకు ప్రభుత్వం కొత్త టాస్క్ అప్పజెప్పింది. యాప్‌లపై అవగాహన లేని రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తీర్ణాధికారులదే. డీలర్ షాపుల వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి యాప్‌లపై అవగాహన కల్పించాలని చెప్పడంతో అధికారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఇప్పటికే ఏఈవోలకు జిల్లా అధికారులు అవగాహన కల్పించే పనిలో పడ్డారు. మారుమూల గ్రామాల్లో రైతులకు అసలు సమాచారం చేరుతుందా, ఆ గ్రామాలకు ఏఈవోలు వెళ్తారా అనేది పెద్ద ప్రశ్న. కామారెడ్డి జిల్లాలో 4 లక్షల 4 వేల 525 ఎకరాలు రైతులు సాగుచే స్తున్నట్లు వ్యవసాయ శాఖ వద్ద లెక్కలు ఉన్నాయి. దీంతోపాటు 40 వేల మంది కౌలు రైతులు కూడా సాగుచేస్తున్నట్లు అంచనా వేశారు. యాసంగి పంటలకు సకాలంలో రైతులకు ఎరువులు అందుతాయో లేదా చూడాల్సిందే మరి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
సంపాదకీయం...

# పులులతోనే అడవులకు మనుగడ !

**పర్యావరణానికి పులలకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగిం చాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి.**

ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను



వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్దిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్దిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.

# ఓటర్ల ముసాయిదా... గజిబిజే అంతా

## ఓట్లు గల్లంతపై అయోమయం.!

### వేర్వేరు వార్డుల్లో నమోదు కావడంపై విమర్శలు

### నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

### తప్పులు సరి చేయాలంటూ రాజకీయ పార్టీల నాయకుల డిమాండ్

### అధికారుల ఉదాసీనత, బిఎల్ఓ ల నిర్లక్ష్యం వల్లే తప్పులు జరిగాయంటూ మండి పాటు

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్గొండ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ వార్డుల వారీగా ప్రదర్శించిన ముసాయిదా ఓటరు జాబితా గంద రగోళానికి దారితీసింది. ఒకే కాలనీలోని ఓటర్లు విభిన్న వార్డుల్లో నమోదు కావడం, కొన్ని కుటుంబాల్లోని ఓటర్లంతా ఒకే వార్డులో కనిపించకుండా గల్లంతు కావడం అయోమయానికి గురిచేస్తోంది. కార్యాలయంవద్ద ప్రదర్శించిన జాబితాలో పేర్లు చూసుకుంటున్న పట్టణవాసులు కొందరివి దొరకలేదు. కాలనీల వార్డ్ కాకుండా ఇంటి నంబర్ల ఆధారంగా జాబితా సిద్ధం కావడం, పక్క పక్కన ఇళ్ల వారిచే వేర్వేరు వార్డుల్లో నమోదు కావడంపై విమర్శలు వస్తున్నాయి.

**అంతా గందరగోళం....**

ఓటర్ లిస్టు రాజకీయ పార్టీ నాయకులకు ఇవ్వలేదు. ఒక్కో వార్డులో మూడు నుండి నాలుగు పోలింగ్ బూతులు ఉండాల్సి ఉండగా 15 నుండి 20 వరకు పోలింగ్ బూతులు ఉన్నాయి. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డులు ఉండగా 143668 మంది ఓటర్లు ఉన్నారు. ఈ లెక్కన ఒక్కో వార్డ్ లో సుమారు 3000 వరకు ఓటర్లు ఉండాలి. కానీ ఇక్కడ వార్డులో 1500 ఓటర్లు ఉండగా మరో వార్డ్ లో 3 వేలకు పైగా మంది ఓటర్లు ఉండటం గమనార్హం. ఉదాహరణకు నలగొండ పట్టణంలోని 45 వ వార్డులో 2125 మంది మాత్రమే ఓటర్లు ఉండగా 9వ వార్డులో 4091, 22 వార్డ్ లో 4080 మంది



ఓటర్లు ఉన్నారు. దాదాపు నలగొండ పట్టణంలోని అన్ని వార్డులలో ఇదే పరిస్థితి నెలకొని గందరగోళ పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా ఈసారి ఓటర్ లిస్టులో ఓటరు ఫోటో కూడా లేదు. అధికారుల ఉదాసీనత, బిఎల్ఓ ల నిర్లక్ష్యం వల్లే తప్పులు జరిగాయంటు పట్టణ ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు మండిపడుతున్నారు. మొత్తంగా తప్పుల తడకగా జాబితాలు ఉన్నాయని, పునః పరిశీలించి కొత్తగా రూపొందించాలని వారు కోరుతున్నారు.

**పేర్లు వెతుక్కుంటున్న పట్టణవాసులు...**

నల్లగొండ పట్టణంలో 48 వార్డులు ఉన్నాయి. మొత్తం 143668 మంది ఓటర్లలో పురుషులు 69484, మహిళలు 74128 మంది, ట్రాన్స్ జెండర్లు 56 మంది ఉన్నారు. వార్డుల చిత్రపటాలు లేవని, హద్దుల నిర్ణయం సరిగా జరగక పోవడంతోనే ఓటరు జాబితా గజిబిజిగా మారినట్లు పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. దీంతో జాబితా సవరిస్తారా? ఎన్నికల్లో ఓటు హక్కు ఉంటుందా? లేదా అన్న చర్చలు ఊపందుకున్నాయి.

**నేడు సమావేశం....**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటరు జాబితాపై అభ్యంతరాలు, సూచనలు, ఇతర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నేడు సమావేశం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం నేడు ఉదయం 11:30 గంటలకు నల్గొండ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించబడుతుంది. మున్సిపల్ ఎన్నికల ఓటరు జాబితా తయారీ, సవరణలు, అభ్యంతరాల స్వీకరణ విధానం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించబడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరై తమ సూచనలు, అభ్యంతరాలను తెలియజేయాలని కోరారు.

**తప్పులు సరి చేయాల్సిందే....**

డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లో తప్పులు సరి చేయాల్సిందేనని పలు రాజకీయ పార్టీలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. నేడు ఓటరు జాబితాపై అభ్యంతరాలు, సూచనలు, ఇతర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో చర్చించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలను వారు లేవనెత్తుతున్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వార్డుల వారీగా ఓటర్ లిస్టులు తయారు చేసి డ్రాఫ్ట్ పబ్లికేషన్ ముందు పెట్టారు. ఈ ఓటర్ లిస్ట్ లలో వార్డు బౌండరీలను దాటుకొని ఒక ప్రాంతానికి సంబంధించిన ఓట్లను మరొక ప్రాంతంలో చేర్చి గందరగోళంగా ఉంది. పోలింగ్ స్టేషన్ల ఆధారంగా, వార్డ్ మ్యాపు హద్దుల ఆధారంగా ఓటర్ లిస్టు తయారు చేయాలి. కానీ మీరు ఇచ్చినటువంటి ఓటర్ లిస్టులో ఉండాల్సినటువంటి ఓట్లు కంటే పక్కనున్నవాళ్ళ ఓటర్లందరినీ కూడా తీసుకొచ్చి ఈ వార్డులో చేర్చారు. ఫీల్డ్ లోకి వెళ్లకుండా ఇష్టానుసారంగా ఓటర్ లిస్టు తయారు చేసినట్లు కనపడుతుంది. అందుకు ఉదాహరణగా 20వ వార్డు పరిధిలో 165, 166, 176 పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్లను మాత్రమే ఈ వార్డులో చేర్చాలి. కానీ ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో సంబంధము లేని 22 పోలింగ్ స్టేషన్స్ నుండి 180 పైగా ఓటర్లను చేర్చారు. పిఎస్ నెంబర్ 165 నుండి 21వ వార్డులో చేర్చాల్సిన ఓటర్లు సీరియల్ నెంబర్ ప్రకారం 1నుండి 3, 11నుండి 232, 1151, 1152, 1159నుండి 1169, 1171, 1176నుండి 1178, 1181 నుండి 1183, 1202, 1206 నుండి 1210, 1212,1234 నుండి 1239,1254 నుండి 1256,1258 నుండి 1260,1262 నుండి 1272,1274 నుండి 1278,1292 నుండి 1297,1303 నుండి 1306,1328 నుండి 1337 వరకు 21 వ వార్డులో చేర్చాలి. 178 పిఎస్ నుండి 20వ వార్డు డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ నుండి 239 నుండి 333, 377, 378,379 నుండి 396, 398నుండి 442, 1154 నుండి 1183 వరకు 20వ వార్డు డ్రాఫ్ట్ నుండి తొలగించి 42 వార్డులో చేర్చాలి. 175 పీఎస్ నుండి 20వ వార్డులో చేర్చిన ఓట్లన్నీటిని తొలగించాలి. సంబంధంలేని ఈపీఎస్ లలోని ఓట్లను 167, 169, 170, 171, 172, 173, 53, 57, 78, 80,81,83,86,93,104,114,117,159,162 20వ వార్డులో చేసిన ఓట్లన్నీటిని కూడా తొలగించాలని కోరుతున్నారు. రాజకీయ పార్టీలకు ఓటర్ లిస్ట్ ఇవ్వాలి. కొద్ది తేడాతో అన్ని వాటిల్లో సమానంగా ఓట్లు ఉండే విధంగా చూడాలని రు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ది లక్ష్యం

### అమరజీవి జలధారలు' కార్యక్రమంతో నీటి సంరక్షణ

### గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'

### డిప్యూటి సిఎం కార్యాలయం ప్రకటన విడుదల

**అమరావతి,**

గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# తెలుగు మహాసభలకు అంకురార్పణ

### శ్రీనివాస కళ్యాణంతో కార్యక్రమానికి శ్రీకారం

**గుంటూరు,**

మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు అంకురార్పణ జరిగింది. శనివారం ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఇక నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతు న్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా పలువురికి పురస్కారాలను అందజేయనున్నారు. ఐదు సువిశాల వేదికల్లో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభలకు గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరుకానున్నారు. ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల్లో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ పాల్గొననున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు ఒక దేశాధ్యక్షుడు రావడం ఇదే ప్రథమం. ఇక సోమవారం నాడు జరిగే మహాసభల్లో సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొననున్నారు. ప్రముఖుల హాజరుతో ప్రపంచ తెలుగు మహాసభలు మరింత వైభవంగా సాగనున్నాయి.

# పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

### అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు


### అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి

**హైదరాబాద్,**

పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్దరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# ఎవరికి దక్కేనో..?

న్యూజిలాండ్?తో జరగబోయే వన్డే సిరీస్ కు భారత జట్టు ఎంపిక ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జట్టులో వికెట్ కీపర్ స్థానం కోసం ముగ్గురు స్టార్ ప్లేయర్స్ మధ్య గట్టి పోటీ నెలకొంది. సీనియర్ ప్లేయర్ రిషబ్ పంత్, యంగ్ డైనమైట్ ఇషాన్ కిషన్, యువ సంచలనం ధ్రువ్ జురెల్, ఈ ముగ్గురూ రేసులో ఉన్నారు. అయితే ఇది కేవలం వికెట్ కీపర్ సమస్య కాదు, జట్టులో ఎవరి రోల్ ఏంటి అనే దానిపైనే సెలెక్షన్ ఆధారపడి ఉంటుంది. ఓపెనర్ కు బ్యాకప్ కావాలా? లేక మిడిల్ ఆర్డర్ లో ఫినిషర్ కావాలా? అనే క్లారిటీ సెలెక్టర్లకు ఉండాలి. ప్రస్తుతం ఈ ముగ్గురి ఫామ్ ను బట్టి చూస్తే, తుది జట్టులో



ఎవరికి చోటు దక్కే అవకాశం ఉందో ఓ లుక్కేద్దాం.యువ కెరటం ధ్రువ్ జురెల్ దేశవాళీ క్రికెట్?లో దుమ్మురేపుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఉత్తర ప్రదేశ్ తరఫున ఆడుతున్న జురెల్, తన బ్యాటింగ్ విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఆడిన మొదటి మూడు ఇన్నింగ్స్ ల్లోనే ఏకంగా 307 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. బంతిని ఫుట్ బాల్ లా చూస్తూ.. క్రీజులో నిలదొక్కుకోవడం, అవసరమైనప్పుడు గేర్ మార్చి హిట్టింగ్ చేయడం జురెల్ లో కనిపిస్తున్న స్పెషాలిటీ. అయితే వన్డే జట్టులోకి నేరుగా ఎంపికవడానికి ఇది సరిపోతుందా అనేది ప్రశ్న. లిస్ట్ %ఝా% క్రికెట్ లో అతనికి ఇంకా పెద్దగా అనుభవం లేదు. భవిష్యత్తు కోసం జురెల్ ను సిద్ధం చేయవచ్చు కానీ, ప్రస్తుతానికి ప్రధాన కీపర్ గా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఉంది.రిషబ్ పంత్ అంటేనే మ్యాచ్ విన్నర్ అనే పేరుంది. 31 వన్డేల్లో 33.50 సగటుతో 871 పరుగులు చేసిన మంచి ట్రాక్ రికార్డ్ అతని సొంతం. టాలెంట్ పరంగా చూస్తే పంత్?కు ఎవరూ సాటిరారు. కానీ ప్రస్తుత ఫామ్ మాత్రం అతనికి మైనస్?గా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో గుజరాత్?పై చేసిన 70 పరుగులు మినహా మిగతా రెండు ఇన్నింగ్స్ ల్లో పంత్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఒకవైపు పోటీదారులు సెంచరీలతో చెలరేగుతుంటే, పంత్ మాత్రం నిలకడ లేమితో సతమతమవుతున్నాడు. కేవలం గత రికార్డులను చూసి ఎంపిక చేయడం కంటే, ఇప్పుడు ఎవరు టచ్?లో ఉన్నారనేది ముఖ్యం కాబట్టి పంత్ ఈ రేసులో కాస్త వెనుకబడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న ఆప్షన్లలో ఇషాన్ కిషన్ క్లియర్ ఫేవరెట్?గా కనిపిస్తున్నాడు. ఇప్పటికే 27 వన్డేల్లో 42.40 సగటుతో ఏకంగా 933 పరుగులు చేసిన అనుభవం ఇషాన్ సొంతం. ఇందులో ఒక అద్భుతమైన డబుల్ సెంచరీ కూడా ఉంది. ఇక రీసెంట్ ఫామ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటకపై ఆరో నంబర్?లో బ్యాటింగ్?కు వచ్చి కేవలం 39 బంతుల్లోనే 125 పరుగులు బాది రికార్డు సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ టాప్ రన్ స్కోరర్?గా నిలిచాడు. ఇషాన్ ప్రస్తుతం బౌలర్లను ఒక ఆట ఆడుకుంటున్నాడు.భారత జట్టుకు మిడిల్ ఆర్డర్?లో ఒక లెఫ్ట్ హ్యాండర్ అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో కూడా ఇషాన్ కిషన్?కే ఎక్కువ మార్కులు పడుతున్నాయి. రిషబ్ పంత్ కూడా లెఫ్ట్ హ్యాండరే అయినప్పటికీ, ఇషాన్ కిషన్ గేమ్ టెంపోను మార్చే విధానం అద్భుతం. అతను వార్మ్ అప్ అవ్వడానికి ఎక్కువ బంతులు తీసుకోడు, వచ్చిన వెంటనే అటాక్ మొదలుపెడతాడు. అంతేకాకుండా 6వ స్థానంలో బ్యాటింగ్ చేసి సక్సెస్ అవ్వడం ద్వారా, జట్టుకు అవసరమైన ఫ్లెక్సిబిలిటీని ఇస్తున్నాడు. అంటే ఓపెనర్ గానే కాకుండా ఫినిషర్ గా కూడా తాను పనికొస్తానని నిరూపించుకున్నాడు.ఇక మొత్తంగా చూస్తే ప్రస్తుతం అందరి ఫోకస్ ఇషాన్ కిషన్ వైపే ఉంది. మిడిల్ ఆర్డర్?లో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కుదిరేలా చూడాలన్నా, వేగంగా ఆడే సత్తా ఉన్నవాళ్లు కావాలన్నా ఇషానే బెస్ట్ ఛాయిస్. జురెల్ అద్భుతమైన ఫామ్?లో ఉన్నప్పటికీ, అతన్ని ట్రావెల్ రిజర్వ్?గా లేదా బ్యాకప్?గా ఉంచే అవకాశం ఉంది. ఇక పంత్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేసి మళ్లీ గాడిలో పడేవరకు వేచి చూడక తప్పదు. కాబట్టి న్యూజిలాండ్ సిరీస్?కు ఇషాన్ కిషన్?కే వికెట్ కీపర్?గా బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చూడాలి మరి సెలక్టర్లు ఎలాంటి ట్విస్టులు ఇస్తారో.

## మూడో వన్డే కోసం విద్యార్థులకు
# టికెట్‌పై ఆఫర్

కొత్త సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో, లక్ష్యాలతో టీమ్ ఇండియా బరిలోకి దిగనుంది. త్వరలోనే టీ20 ప్రపంచ కప్ ఉంది. అయితే అంతకుముందు, సంవత్సర ప్రారంభాన్ని న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌తోనే భారత్‌ప్రారంభించనుంది. ఆ సిరీస్‌లోని మూడో మ్యాచ్




మధ్యప్రదేశ్‌లోని హెూల్కర్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్ టికెట్ అమ్మకాల్లో ఒక ప్రత్యేకత ఉంది. వివిధ సమయాల్లో, వివిధ మ్యాచ్‌ల టికెట్లు కార్పొరేట్ లేదా స్పాన్సర్‌ల కోసం రిజర్వ్ చేస్తారు. అయితే రాబోయే ఈ మూడో వన్డేలో హెూల్కర్ స్టేడియంలో విద్యార్థులు, వికలాంగుల కోసం టికెట్లను రిజర్వ్ చేయాలని మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించింది.

## శ్రేయస్ అయ్యర్ రీ-
# ఎంట్రీకి బ్రేకులు!

**టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అభిమానులకు ఇది మింగుడుపడని వార్త. ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడిన అయ్యర్, త్వరలోనే జట్టులోకి వస్తాడని అందరూ ఆశించారు. కానీ అతని కోలుకునే ప్రక్రియ మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు అయ్యర్ అందుబాటులో ఉండటం కష్టమేనని తెలుస్తోంది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం అతని ఫిట్‌నెస్‌పై కీలక వ్యాఖ్యలు చేసింది.**

ప్రస్తుతం బెంగళూరులో శిక్షణ పొందుతున్న శ్రేయస్ అయ్యర్, నెట్స్‌లో బాగానే బ్యాటింగ్ చేస్తున్నాడు. కానీ ఆస్ట్రేలియాలో తగిలిన గాయం కారణంగా అతని శరీర బరువు దాదాపు 6 కిలోలు తగ్గిపోయింది. బరువు మళ్ళీ పెరుగుతున్నప్పటికీ అతని శరీరంలో కండరాల సాంద్రత తగ్గిపోయిందని వైద్యులు గుర్తించారు. దీనివల్ల అతని శారీరక బలంపై ప్రభావం పడిందని, పూర్తి స్థాయిలో కోలుకోకుండా మైదానంలోకి దింపడం రిస్క్ అని బీసీసీఐ భావిస్తోంది. అయ్యర్ వన్డే ఫార్మాట్‌లో అత్యంత కీలక ఆటగాడు కావడంతో, అతని విషయంలో తొందరపడకూడదని బోర్డు నిర్ణయించుకుంది. ఫిట్‌నెస్ నిరూపించుకోవడానికి శ్రేయస్ అయ్యర్ ముంబై తరపున విజయ్ హజారే ట్రోఫీ ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 3, 6 తేదీల్లో జరిగే లీగ్ మ్యాచ్‌ల్లో అతను ఆడతాడని అందరూ భావించారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అతను ఈ టోర్నీలో పాల్గొనే అవకాశం లేదని సమాచారం. జనవరి 9 నాటికి అతనికి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లభించే అవకాశం ఉంది, అయితే ఇది న్యూజిలాండ్ సిరీస్ ప్రారంభానికి కేవలం రెండు రోజుల ముందు మాత్రమే కావడం గమనార్హం. మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లోకి తీసుకోవడం సెలెక్టర్లకు సవాలుగా మారింది. ఒకవేళ శ్రేయస్ అయ్యర్ న్యూజిలాండ్ సిరీస్‌కు దూరం అయితే, నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి రుతురాజ్ గైక్వాడ్ సిద్ధంగా ఉన్నాడు. ఇటీవల సౌతాఫ్రికా పై అద్భుతమైన సెంచరీతో రుతురాజ్ అదిరిపోయే ఫామ్‌లో ఉన్నాడు. అయ్యర్ గైర్హాజరీలో రుతురాజ్‌కు తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం. శ్రేయస్ అయ్యర్ తన కెరీర్‌లో ఇప్పటికే పలుమార్లు వెన్ను గాయంతో బాధపడ్డారు. అందుకే ఈసారి మెడికల్ టీమ్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.






# టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన షాహీన్ షా అఫ్రిదీ

పాకిస్థాన్ స్టార్ పేసర్ షాహీన్ షా అఫ్రిదీకి ఆస్ట్రేలియా గడ్డపై గట్టి షాక్ తగిలింది. బిగ్ బాష్ లీగ్?లో మెరుపులు మెరిపిద్దామని వెళ్లిన ఈ స్పీడ్‌స్టర్, అనూహ్యంగా గాయం బారిన పడి టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆదేశాల మేరకు అతను ఆస్ట్రేలియాను వీడి స్వదేశానికి బయలుదేరాడు. ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ దృష్ట్యా రిస్క్ తీసుకోవడం ఇష్టం లేక పీసీబీ ఈ నిర్ణయం తీసుకుంది. బ్రిస్బేన్ హీట్ జట్టు తరపున ఆడుతున్న షాహీన్ అఫ్రిదీకి, డిసెంబర్ 27న అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయమైంది. బౌలింగ్ చేస్తున్న సమయంలో 14వ ఓవర్లో అతని కుడి మోకాలికి తీవ్రమైన నొప్పి రావడంతో, అతను మైదానంలోనే కుంటుతూ కనిపించాడు. కనీసం తన ఓవర్‌ను కూడా పూర్తి చేయలేక మధ్యలోనే డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయాడు. మోకాలి గాయం తీవ్రతను గమనించిన పీసీబీ, అతనికి సరైన చికిత్స అందించేందుకు వెంటనే పాకిస్థాన్‌కు తిరిగి రావాలని కోరింది. తన నిష్క్రమణపై షాహీన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "బ్రిస్బేన్ హీట్ టీమ్, ఫ్యాన్స్ చూపించిన ప్రేమకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఊహించని గాయం వల్ల బోర్డు నన్ను వెనక్కి పిలిచింది. త్వరలోనే మళ్ళీ మైదానంలోకి వస్తానని ఆశిస్తున్నాను. అప్పటి వరకు నా టీమ్‌కు బయట నుంచే మద్దతు ఇస్తాను" అని పేర్కొన్నాడు. ఫిబ్రవరిలో జరగబోయే వరల్డ్ కప్ నాటికి షాహీన్ ఫిట్‌నెస్ పాక్ జట్టుకు చాలా కీలకం. అందుకే పీసీబీ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో అతనికి చికిత్స అందించనున్నారు. నిజానికి ఈసారి బిగ్ బాష్ లీగ్ షాహీన్ అఫ్రిదీకి అస్సలు కలిసిరాలేదు.

## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో షెఫాలీ
# వర్మ జైత్రయాత్ర..



అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన మహిళా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు సత్తా చాటారు. ముఖ్యంగా టీమిండియా డాషింగ్ ఓపెనర్ షెఫాలీ వర్మ తన అద్భుత ఫామ్‌తో ర్యాంకింగ్స్‌లో భారీ జంప్ చేసింది. శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో పరుగుల వరద పారించిన షెఫాలీ, ఇప్పుడు తన తోటి క్రీడాకారిణి స్మృతి మంధాన స్థానానికే ఎసరు పెడుతోంది.శ్రీలంకతో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో షెఫాలీ వర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. మొదటి నాలుగు మ్యాచ్‌ల్లోనే ఆమె ఏకంగా 236 పరుగులు సాధించింది. ఇందులో మూడు వరుస హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం. 118 సగటుతో, 185కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన షెఫాలీ, ఈ సిరీస్‌లో 200 పరుగుల మైలురాయిని దాటిన తొలి బ్యాటర్‌గా నిలిచింది. ఆమె బ్యాట్ నుంచి 36 ఫోర్లు, 5 సిక్సర్లు జాలువారాయి. ఈ నిలకడైన ఆటతీరు ఆమెకు ర్యాంకింగ్స్‌లో పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది.తాజా ర్యాంకింగ్స్‌లో షెఫాలీ వర్మ ఏకంగా నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 10వ స్థానం నుంచి 6వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం షెఫాలీ 736 రేటింగ్ పాయింట్లతో ఉండగా, మూడో స్థానంలో ఉన్న స్మృతి మంధాన 767 పాయింట్లతో ఉంది. వీరిద్దరి మధ్య వ్యత్యాసం కేవలం 31 పాయింట్లే. షెఫాలీ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే త్వరలోనే స్మృతిని వెనక్కి నెట్టి టాప్-3లోకి దూసుకెళ్లే అవకాశం ఉంది. మరోవైపు టాప్-10లో భారత్ నుంచి ముగ్గురు బ్యాటర్లు చోటు దక్కించుకున్నారు. స్మృతి (3), షెఫాలీ (6) తో పాటు జెమీమా రోడ్రిగ్స్ 10వ స్థానంలో నిలిచింది.మహిళల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ బెత్ మూనీ 794 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వెస్టిండీస్ ఆల్ రౌండర్ హేలీ మాథ్యూస్ 774 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 615 పాయింట్లతో 15వ స్థానంలో స్థిరంగా కొనసాగుతోంది. భారత ఓపెనర్లు ఇద్దరూ టాప్-5లో పోటీ పడుతుండటం టీమిండియాకు రాబోయే వరల్డ్ కప్ ముందు శుభపరిణామంగా కనిపిస్తోంది.

# మహాసభలలో వినూత్న పోరాటాలకు శ్రీకారం

### 17వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర కలం, మందమర్రి జనవరి 04:**

యూనియన్ బ్రాంచ్ కమిటీలో పూర్తిస్థాయిలో యువకులకు అవకాశం కల్పించామని పట్టణంలో జరుగు మహాసభలతో మరింత నూతన ఉత్సాహంతో సంస్థను కాపాడుకునేందుకు, కార్మిక సమస్యలపై సరికొత్తగా పోరాటాలకు రూపకల్పన చేస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ లు తెలిపారు. యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు లింగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, పట్టణంలో జనవరి 17, 18న జరుగు యూనియన్ 17వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు గోపాల్, రాజేందర్ లు మాట్లాడుతూ, సింగరేణికి రావాల్సిన బకాయిలు రాకపోవడంతో కార్మికులకు ఇవ్వాల్సిన డిఏ సైతం ఇవ్వడం లేదని, అధికారులకు పిఆర్పి ఇవ్వడంలేదని, సంస్థ మెల్లిమెల్లిగా ఆర్థిక సంక్షభంలోకి నెట్టపడే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి నిధులని వాడుకుంటున్న ప్రభుత్వాలు బకాయిలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోను సింగరేణి కార్మికులకు సొంతింటి కల, పెర్క్స్ మీద ఐటి మాఫీ, మారుపేర్ల సమస్య, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను పరిష్కరిస్తామని చెప్పి, గెలిచాక పట్టించుకోవడంలేదని, ఈ పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పాలకులకు ప్రతికూల ప్రభావాలు ఎదురుకాక తప్పదన్నారు. లేబర్ కమిషనర్ సింగరేణికి నిర్వహించిన రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసిందని యాజమాన్యం అన్ని యూనియన్లను సమానంగా చూడాలని, మస్టర్లు పడి పైన తిరిగే నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం సానుకూలత వ్యక్తం చేసిందంటూనే కాలం గడుపుతున్నారని, 150 మస్టర్లు లేకుంటే ఇప్పటికే పలువురికి ఇంక్రిమెంట్లు కోత విధించడం, డిస్మిస్ లెటర్లు ఇవ్వడం వంటివి జరుగుతున్న గుర్తింపు సంఘం నాయకులు మౌనంగా ఉంటూ, పైన పైన తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల విధులకు వెళ్లిన కార్మికులకు ఓడి ఇప్పిస్తామని, నాణ్యమైన బాట బూట్లు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో యాజమాన్యంకు అనుకూలంగా ఉంటున్న గుర్తింపు సంఘం, సర్కార్ సంఘాలు రెండు కలిసి కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకిస్తూ, బొగ్గు రంగం పట్ల ప్రభుత్వ యాజమాన్య విధానాలకు నిరసనగా ఫిబ్రవరిలో జరిగే సమ్మెలో కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొని, సమ్మె హక్కును తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు జడల ప్రవీణ్, దెబ్బటి శ్రీనివాస్, ఆర్గనైజర్లు చైతన్య రెడ్డి, లింగాల రమేష్, వివిధ గనుల పిట్ కార్యదర్శులు నాగవల్లి శ్రీధర్, బుద్ధ సురేష్, భేతి భరత్, బద్రి ఆదర్శ్, ఆర్ శ్రీనివాస్, జుట్టు అజయ్, దుర్గం రాంబాబు లు పాల్గొన్నారు.

# అబాకస్ పోటీలలో జిల్లా స్థాయిలో రెండు ద్వితీయ బహుమతులు సాధించిన చైతన్య టెక్నో స్కూల్.

**అక్షర కలం/ సత్తుపల్లి**




ఖమ్మం పట్టణంలోని నిర్మల్ హై స్కూల్లో జిల్లా స్థాయిలో జరిగిన అబాకస్ పరీక్షలో సత్తుపల్లి పట్టణం లోని చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు సీనియర్ విభాగం లో టి. వంశీ ద్వితీయ బహుమతి సాధించాడు అలాగే జూనియర్ విభాగం లో ఎం.డి అస్మత్ ద్వితీయ బహుమతి సాధించాడు . ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, మరియు గణిత ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, భువనేశ్వరి లను పాఠశాల ప్రిన్సిపాల్. మురళీకృష్ణ, డైరెక్టర్లు సుజాత, రాకేష్, వీ. రవికుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

సర్పంచ్ ఫోరం అధ్యక్షుడుకి సన్మానం

# ఎర్ర సోమిరెడ్డినీ శాలువతో సత్కరించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**ఆత్మకూరు (ఎం)అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డిని ఆదివారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శాలువతో సత్కరించడం జరిగింది. కాగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కి సోమిరెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ కొత్త లక్ష్మ రవి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రాణాలు కాపాడుకోవాలి

**అక్షర కలం నాంపల్లి**



గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎన్.సి.ఆర్.బి రికార్డుల ప్రకారం దాదాపు 31.5 శాతం వ్యక్తులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల చిన్న చిన్న ప్రమాదాల్లో హెడ్ ఇంజురీ లతో చనిపోవడం జరుగుతుంది. కావున ఇట్టి ప్రమాదాలను నివారించుట కొరకు 2026 జనవరి నెల మొత్తం నేషనల్ రోడ్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ 2026 లో భాగంగా వచ్చే 7 జనవరి 2026 నుండి హెల్మెట్ ధరించకుండా పెట్రోల్ పోయించు కోడానికి పెట్రోల్ బంకుకు వెళ్ళినట్లయితే ఎట్టి పరిస్థితులలో పెట్రోల్ పోయబడదు పెట్రోల్ బంకు యజమాన్యానికి ఈరోజు గౌరవ శ్రీ నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ గారు స్ట్రిక్ట్ ఆర్డర్స్ జారీ చేయనైనది. కావున నాంపల్లి మండల ప్రజలందరూ తమ ఇంటి నుండి టూవీలర్ మీద బయటకు వెళ్లే సమయంలో, రైతులు పొలం దగ్గరికి వెళ్ళే సమయంలో కూడా తప్పక హెల్మెట్ ధరించి చిన్నచిన్న ప్రమాదాల్లో తమ విలువైన ప్రాణాలను కాపాడుకొని మీయొక్క కుటుంబాలను రోడ్డున పడకుండా కాపాడుకోవాలని ఎస్సై నాంపల్లి కోరుతున్నాము.

# రెడ్డి సేవ సమితి, యువజన సేవ సమితి వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

### నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్: షాద్ నగర్ మున్సిపల్ రెడ్డి భవన్ లో రెడ్డి సేవ సమితి మరియు రెడ్డి యువజన సేవ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి .. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే గారు వారితో పాటు ఈ కార్యక్రమంలో రెడ్డి సేవ సమితి అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, యువజన అధ్యక్షులు మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, కేశంపేట్ మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఫరూక్ నగర్ మాజీ జడ్పీటీసీ పంది వెంకట్రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ రెడ్డి, అడ్వకేట్ జగన్ మోహన్ రెడ్డి, పిట్టా శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, గుర్రం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి బంధువులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,





రెడ్డి సేవ సమితి క్యాలెండర్ ఆవిష్కరణకు ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు రాధిక అశోక్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, శ్వేత శివ కుమార్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అనూష రవీందర్ రెడ్డి, స్వప్నా భూపాల్ రెడ్డి, జయప్రద జగన్ మోహన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, హనుమంథ్ రెడ్డి, సునీత మల్లారెడ్డి, నరసింహ రెడ్డి, సురేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కవిత కరుణాకర్ రెడ్డి, శ్యామల అఖిల్ రెడ్డి, విజయలక్ష్మ దామోదర్ రెడ్డి, మల్కాయ గారి గోవర్ధన్ రెడ్డి, మరియు రెడ్డి సేవ సమితి, యువజన సేవ సమితి సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, అజయ్ రెడ్డి, నరసింహారెడ్డి, హరీశ్వర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి మరియు రెడ్డి సేవ సమితి సభ్యులు, రెడ్డి మహిళా సమితి సభ్యులు, గౌరవ అతిథులు సులోచన కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి రాజేందర్ రెడ్డి చెంది మహేందర్ రెడ్డి, మంజులారెడ్డి దామోదర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి,తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,శంకర్ రెడ్డి, నారాయణరెడ్డి,చెంది తిరుపతిరెడ్డి,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, తాండ్ర కాశీనాథ్ రెడ్డి, సోమిరెడ్డి నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి,బసిరెడ్డి నరేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రెడ్డి సేవ సమితి కార్యవర్గం సంఘం సభ్యులు, రెడ్డి మహిళా సేవా సమితి సభ్యులు , నూతనంగా ఎన్నికైన రెడ్డి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు శాసనాలు శాసించే స్థాయికి ఎదగాలి.

**అక్షర కలం ప్రతినిధి షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ :గ్రామ పాలనలో మహిళా నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన మహిళా సర్పంచులు, వార్డు సభ్యులకు 148 మంది మహిళా సభ్యులను ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జాతీయ బీసీ సేన నియోజకవర్గ ఇంచార్జి జయ శ్రీకాంత్ అధ్యక్షతనతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్కా కృష్ణ, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, మహబూబ్నగర్ జిల్లా బీసీ సేన అధ్యక్షులు సురీప్ప ప్రకాష్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను, మహిళ ముఖ్య అతిథులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నబియా సుల్తానా,మహిళా ప్రజాప్రతినిధులను సత్కరించారు. ఎన్నికల్లో విజయం సాధించిన మహిళా సర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్కా కృష్ణ మాట్లాడుతూ... మహిళలను రాజకీయంగా ఎదిగే దిశగా తీసుకెళ్లడమే బీసీ సేన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు బీసీ సేన నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. శాసనసభలు, పార్లమెంటుల్లో మహిళల ప్రాతినిధ్యం మరింత పెరగాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా జయ శ్రీకాంత్ మాట్లాడుతూ...ప్రజల విశ్వాసంతో గెలిచిన మహిళా ప్రజాప్రతినిధులను సత్కరించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం, సేవాభావం






పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు అందించిన తీర్పును గౌరవిస్తూ, గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని సూచించారు. మహిళలు భవిష్యత్తులో ఎమ్మెల్యేలు, ఎంపీలు వంటి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షంచారు. బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను మాట్లాడుతూ... బీసీ సేన ఎప్పటికీ అణగారిన వర్గాలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్పగించిన అధికారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, మహిళలు రాజకీయ, సామాజిక రంగాల్లో తమ సత్తాను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో బీసీ సేన కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించిన ఆయన, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చేలా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మహిళలు రాజ్యాధికారం సాధించే స్థాయికి ఎదగాలని, ఆ దిశగా బీసీ సేన తన శక్తిని చాటుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో బీసీ సేనను పటిష్టంగా నిర్మించినందుకు నియోజకవర్గ ఇంచార్జి జయ శ్రీకాంత్ను అభినందించారు. బీసీ సేన బడుగు, బలహీన వర్గాలకు న్యాయం అందించేందుకు బలమైన పోరాటం చేస్తుందని, అన్ని వర్గాలకు సంపూర్ణ న్యాయం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మీడియా ఇన్చార్జ్ గిరిబాబు,షాబాద్ మండల అధ్యక్షుడు దయాకర్, కోర్ కమిటీ అధ్యక్షుడు చిన్న బాల్ రాజ్ చౌదరిగూడ గ్రామ కమిటీ అధ్యక్షులు పుర్ర రాజు బీసీ సేన మండల ఉపాధ్యక్షుడు అమృతం దామోదర్, కొందుర్గ్ మహిళా అధ్యక్షులు ఈరపురం అనిత,నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి భూషం నరేష్,నియోజకవర్గం అన్ని గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ భూ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ ముప్ప నరసింహ రెడ్డి మృతి

### నరసింహారెడ్డికి ప్రముఖుల నివాళి





**అక్షర కలం : చిట్యాల**



నల్గొండ జిల్లా చిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ భూ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ ముప్పా నరసింహ రెడ్డి ఆదివారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు అనారోగ్యంతో మృతి చెందారు. ముప్ప నరసింహారెడ్డి నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలో 1941 లో జన్మించారు. అంకితభావం, సహనశక్తి, వినయానికి ప్రతిరూపంగా నిలిచిన ప్రముఖ విద్యావేత్త, భూవిజ్ఞాన శాస్త్రవేత్త, దూరదృష్టి గల నాయకుడిగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన, అక్కడే మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించారు. లెక్చరర్, రీడర్, అనంతరం భూవిజ్ఞాన విభాగంలో ప్రొఫెసర్గా (1990ఉ2001) విధులు నిర్వహిస్తూ విభాగాధిపతిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 1989లో నిర్వహించిన 8వ భారతీయ అంతార్కిటికా శాస్త్రయాత్రలో భారతీయ విశ్వవిద్యాలయాల తరఫున ఏకైక ప్రతినిధిగా పాల్గొని విశేష ప్రశంసా పత్రం పొందాడు. .స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఛైర్మన్గా, అలాగే ఢిల్లీ ఐఐటి గవర్నింగ్ బాడీ సభ్యుడిగా సేవలందించి విద్యా రంగానికి విశేష గౌరవం తీసుకొచ్చారు. ఆదివారం రోజున ప్రముఖులు మండల ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మాది శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించారు.. గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.... భారతదేశానికి ప్రముఖ శాస్త్రవేత్త ముప్పా నర్సిరెడ్డి చేసిన సేవలు ఎంతో అమూల్యమైనవని , భారతదేశ భూవిజ్ఞాన శాస్త్రంలో ఇతను చేసిన కృషి మరువలేనిదని, అన్నారు. విద్యా రంగంతో పాటు మానవత్వం జ్ఞానం అంకితభావం వంటి లక్షణాలు ముప్ప నరసింహారెడ్డి లేకపోవడం తీరని లోటని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ , ప్రజా ప్రతినిధులు, ప్రముఖ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర 2026 క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

### ప్రభుత్వానికిఉప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ సమాజాభివృద్ధికి మీడియా కీలక పాత్ర పోషించాలని

### షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.

**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్:ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో విశాలాంధ్ర తెలుగు దినపత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ రిపోర్టర్లు ఎండి.ఫిరోజ్, ఎండి.ఇలియాజ్, ఎండి. నూరుద్దీన్ (కొత్తూరు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,,, నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేస్తూ జర్నలిస్టులు ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని అన్నారు. వాస్తవాలను నిర్భయంగా వెలికి తీసి, నిస్వార్థంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జర్నలిస్టులకు సూచించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర తెలుగు దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మాజీ ఎంపీపీ ఖాజా ఇద్రీస్ అహ్మద్,మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ మన్సూర్ అలీ ఖాన్, హెచ్ఎంటీవీ శ్రీనివాస్, దన్నారం రమేష్ (రిపోర్టర్), జర్నలిస్టులు నీరటి శివ, సలీం,సమీ, సాబీర్, అలీ,శ్రవణ్,జగన్, బన్నె శ్రీకృష్ణ, రాజు, సర్పంచులు చౌలపల్లి సర్పంచ్ జంగయ్య,అలీ, సీతారాం, అశోక్, నాయకులు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు...





అక్షర కలం
తెలుగు దినపత్రిక

## కార్మిక సంక్షేమ సంఘం 2026 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ..

**పోరాడు సాధించు అనే నినాదంతో కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక సంఘం కార్మిక సంక్షేమ సంఘం..**

**పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ..**



**అక్షర కలం ప్రతినిధి షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ :కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను షాద్ నగర్ జిఎచ్ఆర్ ఫంక్షన్ హాల్ లో వివిధ సంఘాల నాయకులు ఆవిష్కరించారు.. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ హాజరైనారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమ సంఘం ఆవిర్భవించిన దగ్గరనుండి గడిచిన 18 సంవత్సరాలుగా నిరంతరాయంగా కార్మికుల సంక్షేమం కోసం , హక్కుల కోసం నిస్వార్ధంతో, బాధ్యతాయుతంగా పనిచేస్తున్న సంఘం కార్మి సంక్షేమ సంఘం అని అన్నారు.కార్మికుల సమస్యలతో పాటు సమాజంలోని ప్రజల సమస్యలపై కూడా పోరాడుతున్న సంఘం అని, ఇది సామాజిక బాధ్యతతో స్వాతంత్రంగా ఎవరి అజమాయిషీలేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. త్వరలో స్తానిక యువతకు స్తానిక పరిశ్రమల్లో ఉపాధి కోసం కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా స్తానిక పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉపాధి అవకాశాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తుందని అన్నారు.. పోరాడు సాధించు అనే నినాదంతో ఐక్య పోరాటాల ద్వారా నిరంతరం కార్మిక వర్గం, సమస్త ప్రజానీకం కోసం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా నాయకులు రాఘవేందర్ రెడ్డి, బంటారం సుధాకర్ గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రామ్మూర్తి, టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ కార్యదర్శి భాస్కర్,కార్యనిర్వాహక అధ్యక్షులు కుమార్, కోశాధికారి రాజేష్, సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నడికుడ అంజయ్య యాదవ్, కోశాధికారి నర్సింలు, లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు పవన్, ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, ప్లంబింగ్ యూనియన్ నాయకులు గంతల నరేందర్, పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు చంద్రాయుడు మరియు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకపోతే పెట్రోల్ కట్

**రోడ్డు భద్రతపై పోలీసుల ఉక్కుపాదం**

**ఈ నెల 7వ తేదీ నుంచి ప్రత్యేక తనిఖీలు.. ఎస్సై వెంకన్న**

**అక్షరకలం చండూరు**



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ సరికొత్త నిబంధనలను కట్టుదిట్టం చేస్తోంది. వాహనదారుల ప్రాణాలకు రక్షణ కల్పించే ఉద్దేశంతో cనో హెల్మెట్ – నో పెట్రోల్ c విధానాన్ని అమలులోకి తెస్తున్నట్లు స్థానిక ఎస్సై వెంకన్న వెల్లడించారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా ఉత్సవాల్లో భాగంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించడానికి ఈ నెల 7వ తేదీ నుంచి ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా, హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకులకు వచ్చే వాహనదారులకు ఇంధనం పోయవద్దని నియోజకవర్గ పరిధిలోని అన్ని పెట్రోల్ బంక్ యజమానులకు ఎస్సై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.? ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ.. చాలామంది వాహనదారులు హెల్మెట్ ధరించడాన్ని ఒక భారంగా భావిస్తున్నారు.కానీ... ప్రమాదం జరిగినప్పుడు అది ప్రాణాలను కాపాడే కవచంలా పనిచేస్తుందని గుర్తించాలని.కేవలం జరిమానాలు విధించడం మా ఉద్దేశ్యం కాదు,ప్రతి ఒక్కరూ క్షమంగా ఇంటికి చేరాలన్నదే మా తపన అని ఆయన అన్నారు.?పెట్రోల్ బంక్ నిర్వాహకులు కూడా పోలీసులకు సహకరించాలని,నిబంధనలను అతిక్రమించి హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోస్తే సదరు బంకులపై కూడా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,04)**



ధన్వాడ: నారాయణపేట నియోజకవర్గం లోని ధన్వాడ మండల పరిధిలో వివిధ గ్రామాలకు రైతులు వ్యవసాయం చేసుకునేందుకు కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ రైట్ కెనాల్ ద్వారా సాగునీరు విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే (జిఎంఆర్) మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు రైట్ కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయడం పట్ల ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, రైతన్నలు, ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సాగునీరును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కొండ్రంపల్లి గ్రామ సర్పంచ్ సుధాకర్ , ఉప సర్పంచ్ ఆంజనేయులు, వివిధ, గ్రామాల నుంచి హాజరైన సర్పంచులు ఇరిగేషన్ అధికారులు తదితర రైతులు పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు



**ఆత్మకూరు (ఎం) అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం): మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏనుగు సత్యనారాయణ రెడ్డి ఫామ్ హౌస్ లో ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం గ్రామంలో ఉన్న సుమారు 30 మంది నిరుపేదలకు ఉచిత దంత వైద్య సహాయం అందిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు తెలిపారు. రాబోయే బుధవారం వరకు ఈ ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికాకు చెందిన భారత వైద్యుడు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఉచిత దంత వైద్య శిబిరం గూర్చి ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఎవరికైతే మెరుగైన దంత వైద్యం అవసరమో, అలాంటి వారిని ఉచితంగా హైదరాబాదులోని ప్రముఖ దంత వైద్యశాలకు పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్, ఆత్మకూరు మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు, రెడ్ క్రాస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, సభ్యులు తవిటి మురళీ, జెట్ట యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేశం, ఎన్ఆర్ఐ లు గుమ్మి దయానంద్, ఏనుగు వెంకటరెడ్డి, ఏనుగు రామ లక్ష్మరెడ్డి మరియు గ్రామస్తులు మాద నర్సయ్య, తుమ్మల నర్సిరెడ్డి, జక్కుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల పునరుద్ధరణ

**అక్షరకలం నల్గొండ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షమం కోసం తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన రేవంత్ అన్నా కా సహారా మిస్కీనో కే లియే పదకాల క్రింద ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ పున ప్రారంభించబడిందని మైనార్టీ సంక్షమ శాఖ జిల్లా అధికారి టి. విజయేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన వారందరుౕ స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్ పోర్టల్ ద్వారా నేటి నుండి ఈనెల 10వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వార వితంతువులు, విడాకులు పొందినవారు, అనాధలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి రూ.50,000 ఆర్థిక సాహయం, రేవంతన్నా కా సహారా మిస్కీనో కే లియే కొరకు ఫఖీర్, దుదేకుల వర్గాలకు చెందిన వారికీ మోపెడ్ వాహనాలు అర్హులైన వారికి మంజూరు చేపడుతుందని తెలిపారు. కావున మైనారిటీ మహిళలు, ఫఖీర్, దుదేకులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారముతో పాటు సంబందిత పత్రములు జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ కార్యాలయం, కలెక్టరేట్ కాంప్లెక్స్ మిర్యాలగూడ రోడ్, నల్గొండ నందు అందించాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఎం ఏ ఫహీం, ఫీల్డ్ అసిస్టెంట్ మొబైల్ నెంబర్ 7981196060 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఒంటరితనం భరించలేక సింగరేణి విశ్రాంతి ఉద్యోగి ఆత్మహత్య

**మందమర్రి/ చెన్నూరు జనవరి 04 అక్షర కలం ప్రతినిధి:-**



మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో బచ్చు సుదర్శన్ 75 సంవత్సరాల సింగరేణి విశ్రాంతి ఉద్యోగి ఆదివారం ఇంటి వరండాలోని కిటికీ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య గత 20 సంవత్సరాల క్రితమే మృతిచెందగా ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నారు. కుమారులు హైదరాబాదులో నివసిస్తుండడంతో వృద్ధు డు ఒంటరిగా జీవిస్తున్నాడు. ఒంటరితనం భరించ లేక ఈ ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుమారుడు బచ్చు సాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భూమేష్ తెలిపారు.

## క్రీడల అభివృద్ధి కోసం రిటైర్డ్ ఉద్యోగుల సేవలు వినియోగించుకుంటాం:

**తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి:**

**హైదరాబాద్: జనవరి 4,( అక్షర కలం స్పోర్ట్స్ న్యూస్):**

రాష్ట్ర క్రీడల అభివృద్ధి కోసం రిటైర్డ్ ఉద్యోగుల సేవలు వినియోగించుకుంటామని స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డి పేర్కొన్నారు. ఇటీవలే స్పోర్ట్స్ అథారిటీ లో సైక్లింగ్ కోచ్ గా సేవలందించి పదవీ విరమణ చేసిన జీ. చంద్రారెడ్డి వీడ్కోలు సమావేశం ఆదివారం ఉస్మానియా యూనివర్శిటీ సైక్లింగ్ వేలోడ్రోమ్ లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శివసేనారెడ్డి మాట్లాడుతూ, స్పోర్ట్స్ అథారిటీ ద్వారా చంద్రారెడ్డి అందించిన సేవలు అభినందనీయమని అన్నారు తన 37 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రయాణంలో సైక్లింగ్ కోచ్ గా, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ గా, డిప్యూటీ డైరెక్టర్ గా భాద్యతలు నిర్వహించారన్నారు. తాను క్రీడా సేవలలో భాగంగా దాదాపు 225జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను తీర్చిదిద్దిన ఘనత చంద్రారెడ్డి కే దక్కాయన్నారు. ఇలాంటి క్రీడా అడ్మినిస్ట్రేటర్లు, అంకిత భావంతో సేవలు అందించే వారు అతి తక్కువగా ఉంటారని కొనియాడారు. ఆయన రిటైర్డ్ అయినా రాష్ట్ర క్రీడాభివృద్ధి కోసం వారి సేవలు వినియోగించుకునేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రీడా వ్యవస్థకు సంబంధించిన వారు చంద్రారెడ్డి కి శాలువలు, పూలమాలలతో,ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ కి చెందిన ఏవో అనిత, డిప్యూటీ డైరెక్టర్లు రవీందర్, స్పెషల్ ఆఫీసర్ భాష,సినియర్ డిప్యూటీ డైరెక్టర్ అండ్ పెన్షనర్ అసోషియేషన్ చైర్మెన్ ఆర్. జనార్ధన్ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటి డైరెక్టర్ శోభ, ఇండియన్ పుట్ బాల్ సభ్యుడు ఒ హైదరాబాద్ జీల్లా మాజీ క్రీడాభివృద్ధి అధికారి ఎ. అలీమ్ ఖాన్, తెలంగాణ ఒలింపిక్ అసోషియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, తెలంగాణ క్రీడాపాధికార సంస్థ కోచెస్ సంఘం అధ్యక్షుడు గోకుల్ యాదవ్, కార్యదర్శి జై. రాజశేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి జితేంధర్ గూప్తా, కోషాధికారి రమేశ్ గౌడ్, వివిధ జీల్లాల క్రీడాభివృద్ధి అధికారులు ఎర్రబెల్లి వేంకటేశ్వర రావు, ఎన్. సుధాకర్ రావు, ఎల్బీ స్టేడియమ్ సినియర్ బాక్సింగ్ కోచ్ ఓంకార్ యాదవ్, శాట్స్ టీఎన్జీవోస్ ప్రతినిధి శ్రీనివాస్, మహిళా విభాగం ప్రతినిధి పద్మ, స్పోర్ట్స్ పిఆర్వో కాలేరు సురేష్, శాట్స్ పేషి సిబ్బంది మురళి, మాదవ్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థులను గెలిపించి జెండా పాతుతాం

**షాద్నగర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 28 వార్డుల అభ్యర్థుల ఎంపికపై బీజేపీ సమావేశం**



**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ : షాద్నగర్ భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు హరి భూషణ్ భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో నేడు రానున్న షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని 28 వార్డుల అభ్యర్థుల ఎంపిక కోసం షాద్నగర్ మున్సిపాలిటీలోని ఏబీ కాంప్లెక్స్ లో ముఖ్య సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యాదాద్రి జిల్లా ఇన్చార్జి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,షాద్నగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి అందే బాబయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్,చెంది మహేందర్ రెడ్డి,షాద్నగర్ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా,రాష్ట్ర బీజేపీ నాయకులు,రాష్ట్ర కార్యదర్శులు ప్యాట అశోక్,వంశీకృష్ణ,మరియు పలువురు బీజేపీ సీనియర్ ఇస్నాతి శ్రీనివాస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ పార్టీ ఐడియాలజీపై పని చేస్తుందని, పార్టీలో నిజాయితీగా కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మూడోసారి కేంద్రంలో నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడటానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని స్పష్టం చేశారు.లిఅందే బాబయ్య మాట్లాడుతూ, ప్రజల గుండెల్లో భారతీయ జనతా పార్టీకి ఎనలేని అభిమానం ఉందని, పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈసారి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ప్రజలు తప్పకుండా గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, ఇంకా మరిన్ని పథకాలు ప్రజలకు అందించాలనే సంకల్పంతో బీజేపీ ప్రజాసేవకు అంకితమై పనిచేస్తోందని తెలిపారు. పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.దేశ అభివృద్ధి డబుల్ ఇంజిన్ సర్కార్తోనే సాధ్యమని, ఢిల్లీలో కూడా బీజేపీ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు.అదే విధంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, షాద్నగర్ మున్సిపాలిటీలోని 28 వార్డులలో పూర్తిస్థాయిలో పోటీ చేస్తామని, తప్పకుండా ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత తమ భుజాలపై ఉన్నదని తెలిపారు.

## కోర్టు భవనాల నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి: హైకోర్టు న్యాయమూర్తి సుజన.

**అక్షర కలం నిర్మల్**

నూతన కోర్టు భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి సుజన అన్నారు. ఆదివారం సారంగాపూర్ మండలం చించోలి. బి గ్రామ సమీపంలో పలు కోర్టుల భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుజన, లక్ష్మణ్, నర్సింగ్ రావు, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు పాల్గొన్నారు. ముందుగా కోర్టు భవనాల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ చేశారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తి సుజన మాట్లాడుతూ, జిల్లాలో నూతన కోర్టు భవనాలకు భూమి పూజ చేయడం సంతోషకరమైన విషయమని వివరించారు. కోర్టు భవనాలను త్వరితగతిన పూర్తి చేసి న్యాయ సేవలకు వినియోగంలోనికి తీసుకురావాలని పేర్కొన్నారు.

**నూతన కోర్టు భవనాలకు అనువైన స్థలం కేటాయించడం గొప్ప విషయం: హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్.**


జిల్లాలో నూతన కోర్టు భవనాల నిర్మాణానికి చక్కని చదునైన స్థలాన్ని అధికారులు కేటాయించడం ఎంతో సంతోషకరమైన విషయమని వివరించారు. కోర్టులను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయ సేవలు అందించడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. కోర్టు భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.

**కోర్టుల ఆధునీకరణ ద్వారా న్యాయ సేవలో వేగం పెరుగుతుంది: హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు.**

కోర్టులు ఆధునీకరణ చెందడం ద్వారా, అధునాతన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా సమాజానికి న్యాయ సేవలు మెరుగ్గా, త్వరితగతిన అందించడానికి వీలు కలుగుతుందని హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు అన్నారు. జిల్లాలో నూతనంగా 12 న్యాస్థానాల భవనాలకు శంకుస్థాపనలు చేయడం శుభపరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు.

**నూతన కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజలకు లాభం చేకూరుతుంది: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**







నూతన జిల్లా కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజలకు న్యాయవాదులకు ఎంతో లాభం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. చించోలి.బి గ్రామ సమీపంలో నూతన కోర్టు భవనాలను నిర్మించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ప్రధాన న్యాయస్థానం పాటు, సీనియర్ జూనియర్ సివిల్ సెషన్స్ పోక్సో, ఎస్సీ, ఎస్టీ, ఫ్యామిలీ న్యాయస్థానాలతో సహా మొత్తం 12 కోర్టు భవనాలను నిర్మించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కోర్టు భవన నిర్మాణాలు అందుబాటులోకి వస్తే ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలతోపాటు న్యాయమూర్తులకు, కోర్టు అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. కోర్టు భవనాల నిర్మాణ పనులు నిర్ణిత గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, ఎస్పీ జానకి షర్మిలలు మాట్లాడుతూ, నూతన భవనాల నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపనలు చేయడానికి హైకోర్టు న్యాయమూర్తులు జిల్లాకు రావడం సంతోషకరమైన విషయమని తెలిపారు. నూతన న్యాయస్థానాల భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలని ఆకాక్షంచారు. కార్యక్రమానికి హాజరైన న్యాయమూర్తులు, కలెక్టర్ ను శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికలు అందజేశారు అంతకు ముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న న్యాయమూర్తులకు, అటవీ శాఖ వసతిగృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు సాయికుమార్, ఉపేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, ఇతర అధికారులు, కోర్టు అధికారులు, న్యాయమూర్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 04:**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణను జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆదివారం తెలంగాణ బలహీన వర్గాల సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ రాజలింగు మోతె కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షంచారు. బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతులు, పేదలు, కార్మికుల సంక్షమానికి ఎంపీ వంశీకృష్ణ మరింత కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధిలో ఎంపీ పాత్ర అత్యంత కీలకమని, ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా నాయకత్వం కొనసాగించాలని ఆకాంక్షంచారు. నూతన సంవత్సరంలో పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు మరిన్ని అభివృద్ధి ఫలితాలు అందాలని, ఎంపీ మరింత విజయవంతంగా సేవలను అందించాలని కోరారు.

## సాహితీ హాస్పిటల్ అధినేత రాము గురు స్వామి బీజేపీ లో చేరిక



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**

సంగారెడ్డి పట్టణానికి చెందిన సాహితీ హాస్పిటల్ అధినేత రాము గురు స్వామి బీజేపీలో చేరారు. ఎంపీ రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకొని భారతీయ జనతా పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా రాము గురు స్వామి మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి మున్సిపాలిటీలో చైర్మన్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో ముందుంటానని, బీజేపీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి దేశ్పాండే, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి పోచారం రాములు, ముత్తిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నర్సింగరావు, పవన్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు కసినివాసు, దోమల విజయకుమార్, మందుల నాగరాజ్, క్రాంతి, అజయ్, శ్రీనివాసరెడ్డి, కంది శివ కుమార్, విట్టల్ దాస్, ప్రభాకర్, శ్రీధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో పాఠకులకు, ఉద్యోగార్థులకు అందుబాటులో అవసరమైన పుస్తకాలు

### పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 04:**

గ్రంథాలయాలలో పాఠకులకు, ఉద్యోగార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి గ్రంథాలయంలో



కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ, విద్యా రంగం, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, సామాగ్రి సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టి అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పాఠకులకు, అభ్యర్థులకు అవసరమైన



త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల ఆత్మగౌరవం అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర

**చిలకలగుట్ట పవిత్రత కాపాడటం మన అందరి బాధ్యత.**

**పూజారులు - ఆదివాసి సంఘాలు - అధికారుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**అక్షర కలం ములుగు**





ఆదివాసీల ఆత్మగౌరవం అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర రూపు దిద్దుకుంటుందని , సమ్మక్క దేవత కొలువైన చిలకలగుట్ట పవిత్రత కాపాడటం మన అందరి బాధ్యత అని, పూజారులు - ఆదివాసి సంఘాలు - అధికారుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం హరిత హెూటల్ లో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 నిర్వహణపై మేడారం వన దేవతల పూజారులతో , ఆదివాసి సంఘాల నాయకులతో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా లతో కలిసి అభిప్రాయాల సేకరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2026 విజయవంతం చేయడానికి పూజారుల ఆదివాసి సంఘాల నాయకుల సహకారం ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జాతర నిర్వహణ పై ఆదివాసి సంఘాల నాయకుల తమ అభిప్రాయాలను తెలుపాలని సూచించారు. వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు గిరిజనుల రాజ్యాంగ బద్దంగా గిరిజనుల హక్కుల ప్రకారం నిర్వహించడానికి ఒక ప్రత్యేక పాలసీని రూపొందించాలని, జాతరకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాటు చేయాలని, భక్తులకు సేవలను అందించడానికి ఆదివాసి సంఘాల 500 యువకులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయిలో శాశ్వత ప్రతిపాదికన ఆదివాసీలతో కూడిన ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పూజారుల , ఆదివాసి సంఘాల సలహాలు సూచనలు వారి సమన్వయం తో జాతర విజయవంతం చేస్తామని తెలిపారు. కోట్లాదిమంది భక్తుల విశ్వాసం మేడారం జాతర తరతరాలకు గుర్తుండిపోయేలా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని, సమ్మక్క సారలమ్మ వారసులుగా గిరిజనులకు గుర్తింపు లభిస్తుందని, ఆదివాసి సంఘాలు వారి సభ్యుల వివరాలు అధికారులకు అందించాలని పేర్కొన్నారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్క దేవతను తీసుకవచేటప్పుడు ఆదివాసి యువజన సంఘాలు సమన్వయం పాటించాలని , వాలంటరీ సభ్యులకు మహిళలకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జాతర సమయంలో ఇసుక లారీలను పూర్తిగా బంద్ చేయడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు దర్శనం ఏ విధంగా చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ మనన్ భట్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఐటీడీఏ ఏ పి ఓ వసంతరావు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆదివాసి సంఘాల నాయకులు, ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యం లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం, హెల్త్ క్యాంప్

### ప్రారంభించిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి




**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**




... ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సారథ్యం లో, ఫసల్ వాది లోని జ్యోతిర్వాస్థు విద్యాపీఠం లో స్వచ్ఛంద రక్త దాన శిబిరం, ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ క్యాంప్ లో భాగంగా పంటి పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసిజి వంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త దానం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చాన్నారు. రక్తదానం అన్ని దానాల కంటే విలువైనదని, ముఖ్యమైనదన్నారు. ప్రతీ ఒక్కరూ రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ శ్రీధర్, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, విద్యాపీఠం సేవకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆర్టీసీ డ్రైవర్లకు కంటి పరీక్షలు

**పలు డిపోలలో 393 మంది డ్రైవర్లకు పరీక్షలు**

**సంగారెడ్డి ప్రతినిధి అక్షరకలం..**

రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆదివారం జిల్లా రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ఆర్టీసీ బస్ డిపోలలో డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరాలు నిర్వహించారు. సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, బిహెచ్ఎల్ ఆర్టీసీ బస్ డిపోలలో ఏర్పాటు చేసిన ఈ కంటి పరీక్ష శిబిరాలలో మొత్తం 393 మంది డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంతరావు తెలిపారు. సంగారెడ్డి డిపోలో 111 మంది డ్రైవర్లు,జహీరాబాద్ డిపోలో 123మంది,నారాయణఖేడ్ డిపోలో 93 మంది,బిహెచ్ఎల్ డిపోలో 66 మంది ఆర్టీసీ డ్రైవర్లకు రవాణా శాఖ అధికారులు, ఆయా ఆర్టీసీ డిపో మేనేజర్ల పూర్తి పర్యవేక్షణలో వైద్య బృందం డ్రైవర్లకు సమగ్రంగా కంటి పరీక్షలు నిర్వహించిందని తెలిపారు. డ్రైవర్ల ఆరోగ్యం



మెరుగుపడటం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు ఇది దోహదపడుతుందని జిల్లా రవాణా అధికారి అరుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి అరుణ, ఆర్టీసీ ఆర్ ఎం, ఆయా డిపో మేనేజర్లు, వైద్యులు, నర్సులు, ఆర్ టి ఏ సిబ్బంది చందన్, స్రవంతి, నరేందర్, గౌతమ్ రాజ్, వెంకటేష్, గౌతమ్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## హీలింగ్ ట్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సంగారెడ్డి ప్రతినిధి అక్షరకలం..**



సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలో మల్లన్న జాతరలో సంగారెడ్డికి చెందిన ఈలింగ్ ట్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ శిరీష బాలరాజ్ గౌడ్ పాల్గొని గ్రామస్తులకు ఉచితంగా టెస్టులు చేయించారు. ఈలింగ్ ట్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సేవలు గొప్పగా ఉన్నాయని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నికిత ఆధ్వర్యంలో హాస్పిటల్ గొప్పగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షంచారు. ప్రతి ఒక్కరు హాస్పిటల్ లో వైద్య సేవలు పొందాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో హీలింగ్ ట్రీ హాస్పిటల్ యాజమాన్యం వైద్యులు పెద్దాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండు కృష్ణ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బీఎస్పీ నాయకులు

**వలిగొండ అక్షరకలం**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామం బహుజన సమాజ్ పార్టీ ఉపాధ్యక్షులు గుండు కృష్ణ దశదిన కర్మలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గంధమల్ల లింగస్వామి ఆధ్వర్యంలో స్టేట్ సెంట్రల్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్ పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ విధానం పట్ల, బహుజనులకు జరుగుతున్న అన్యాయాలను అనుక్షణం గుర్తు చేసుకుంటూ బహుజనులకు రాజ్యాధికారం రావాలని పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశాడని, ఎంతోమంది మహనీయుల సాక్షిగా తన జీవితాన్ని బహుజనుల కోసం అంకితం చేశారని చంద్రశేఖర్ ముదిరాజు పేర్కొన్నారు. పార్టీ తరుపున గుండు కృష్ణ గౌడ్ కుటుంబానికి 30వేల రూపాయలు ఆర్థిక సహాయం అదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, యాదాద్రి జిల్లా ఇన్చార్జులు మొరిగాడి శ్రీశైలం గౌడ్, కొంగరి బాలరాజు, బీఎస్పీ జిల్లా నాయకులు బాసాని మహేందర్, నియోజకవర్గం నాయకులు జహంగీర్, బండారి సల్ల బిక్షపతి, సోమరిషి నేత, వలిగొండ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, వలిగొండ మండల నాయకులు నవీన్, చందు, తుర్కపల్లి మండలాధ్యక్షులు చింతకింది సత్తయ్య, సూర్యపేట జిల్లా కోఆర్డినేటర్ దయాకర్, మౌర్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## మట్టా దయానంద్ జన్మదిన సందర్భంగా గుల్బర్గా దర్గాలో చాదర్ సమర్పించిన అభిమాన బృందం

**అక్షర కలం/ సత్తుపల్లి**



కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాలో శనివారం రోజు పవిత్రమైన బంద నవాజ్ దర్గాలో జనవరి 2 వ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన సందర్భంగా చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త,డాక్యుమెంట్ రైటర్ షేక్ జియావుల్ హక్ మరియు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభిమానుల బృందం. డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తామంతా పవిత్రమైన బంద నవాజ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తామని మొక్కుకున్నామని, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు ఆయురారోగ్యాలతో ప్రజాసేవ చేస్తూ సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజల తరపున ప్రార్థనలు నిర్వహించాలనుకున్నాం అని అందులో భాగంగా శనివారం రోజు కర్నాటక రాష్ట్రంలో గుల్బర్గాలో ఉన్న పవిత్రమైన బంద నవాజ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాం అని మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణానికి చెందిన పలువురు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత మాటలు : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



అక్షర కలం : చిట్యాల

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో అమలుకాని హామీలతో ఎన్నికలలో గద్దనెక్కింది అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం రోజున నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలోని 8వ వార్డు చంద్రపురి కాలనీలో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల ఎండగడుతూ బాకీ కార్డులను ప్రజలకు పంచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుండి అమలు కాని హామీలను చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తుందని , కాంగ్రెస్ మోసాలను ఎండగట్టడానికే చిట్యాల మున్సిపాలిటీలో పర్యటించామని అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ హయాంలో కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చాం అని , ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దాదాపు 30 కోట్లతో పట్టణంలో అనేక సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇంటిగ్రేటెడ్ వెజ్ ి నాన్ వెజ్ మార్కెట్, వైకుంఠదామాలు, కుల సంఘ భవనాలు వంటి అనేక పనులకు పూర్తి చేశాం అని అన్నారు .కానీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రెండేళ్లలో ఒక్కనాడు కూడా పట్టణంలో తిరిగిన దాఖలాలు లేవు అని పట్టణ సమస్యలపై ఒక్కరోజు కూడా స్పందించలేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు వస్తేనే హడావుడి చేస్తుంది ఎన్నికల లేకపోతే అసలు పట్టించుకొనే దిక్కే లేకుండా పోయింది అని మండిపడ్డారు. కెసిఆర్ హయంలో జరిగిన అభివృద్ధినీ, రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని పోల్చుకుని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోని చిట్యాల పట్టణం టిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతో పంచాయతీల అభివృద్ధి ..ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 04 అక్షర కలం

ప్రధానమంత్రి నరేందర్ మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులతో పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని, దేశ వ్యాప్తంగా అమలవుతున్న అనేక సంక్షేమాభివృద్ధి పథకాలతో పాటు గ్రామ పంచాయతీల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుంది, వీటిలో ముఖ్యమైనవి పీఎం కిసాన్ (రైతులకు ఆర్థిక సాయం), పీఎంఏవై(అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు), గ్రామీణ ఉపాధి హామీ పథకం, మరియు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పథకాలతో పాటు గ్రామీణ ఆస్తి హక్కుల నమోదు, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పకడ్బంధీగా అమలు చేసి పంచాయతీలను అభివృద్ధి చేయాలని బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపి మద్ధతుతో గెలుపొందిన పెద్దపల్లికి చెందిన బొంపల్లి గ్రామ సర్పంచ్ ధాడి సంతోష్ గారు, నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ వెల్పుల రమేష్ గారు, బంధంపల్లి మాజీ సర్పంచ్ పురెల్ల రాజేశం గారు, వెంకట్రావుపల్లి వార్డు సభ్యులు బడుగు శ్రీనివాస్ గారు మరియు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి బాబు తదితరులు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మల్క యశస్వీ గార్లను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గ్రామాల సమగ్ర అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం మరియు పంచాయతీ స్థాయిలో యువత క్రియాశీలక పాత్రపై సుదీర్ఘంగా వారితో చర్చించారు.. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా పకడ్బందీగా కృషి చేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ ప్రజల కోసం కలిసి పనిచేయాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సూచించారు.అనంతరం బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మల్క యశస్వీ సర్పంచ్ లను గ్రామ సమస్యలు, యువత ఎదుర్కొనే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.. పెద్దపల్లి లోని గ్రామాల అభివృద్ధికి, యువతకు అన్ని రకాలుగా అండగా ఉంటానని హామీచ్చారు.

# మంచినీటి పైప్ లైన్లు లీకేజీ ను మరమ్మత్తు చేయండి.

**- మంత్రోనిపల్లి యువ నాయకులు, ఎం. నరసింహ.**

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి, 04)





ధన్వాడ మండల కేంద్రంలోని మంత్రోని పల్లి గ్రామంలో త్రాగునీటి సమస్యకై గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసేందుకు (ఈదుల) లో వేసిన త్రాగునీటి బోరు పైప్లైన్ గ్రామానికి వస్తున్న మార్గమధ్యంలో లీకేజీ కావడం వల్ల కలుషితమై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ బోరు నీరే గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కూడా త్రాగుతున్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని లీకేజీ మరమ్మత్తు పనులు చేయించాలని మంత్రోనిపల్లి బీఆర్ఎస్ నాయకులు ఏం. నర్సింలు ఃఅక్షర కలంః దినపత్రిక విలేఖరుకు సమాచారం ఇవ్వడం జరిగింది. గ్రామంలో త్రాగు నీరు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందనే దిశగా ఆలోచించి వెంటనే చర్యలు తీసుకోవాలని,ఎ. నర్సింలు,ఎం . తిమ్మయ్య, వై ఆంజనేయులు, వై అంజప్ప, సి.రాజు, చినరాజు, తదితర యువకులు, మహిళలు ప్రజలు కోరుతున్నారు.

# గోటూర్ గ్రామానికి చెందిన రెజ్లింగ్ క్రీడాకారిణికి, బీఎస్పీ అండగా ఉంటుంది....

**- బహుజన బిడ్డ జాతీయ స్థాయిలో రాణించడం పేట జిల్లాకు గర్వకారణం!లి**

**- అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు కావలసిన అన్ని రకాల సహాయం అందిస్తాం.**

**- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్.**



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,04)

పేట జిల్లా ధన్వాడ మండలం, గోటూర్ గ్రామానికి చెందిన రెజ్లింగ్ క్రీడాకారిణి శివరంజనికి కావాల్సి అన్ని రకాల సదుపాయాలు,సహాయ సహకారాలు అందించడానికి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరపున అండగా ఉంటామని నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.ఆదివారం గోటూర్ గ్రామ రెజ్లింగ్ క్రీడాకారిణికి శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింటి బహుజన బిడ్డ శివరంజని జాతీయ స్థాయి రెజ్లింగ్ లో రాణించడం ముఖ్యంగా నారాయణ పేట జిల్లాకు గర్వకారణం అన్నారు.ఇలాంటి ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తక్షణమే అన్ని రకాలుగా వసతులు కల్పించి ప్రోత్సాహించాల్సిందని,ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వాలు కనీస బరోసా కల్పించకపోవడం దారుణమన్నారు. బహుజన సమాజం నుండి అత్యున్నత స్థాయికి పేదింటి బిడ్డలు ఎదిగితే ఎందుకు ప్రభుత్వం స్పందచదన్నారు.శివరంజని కి అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు కావలసిన అన్ని రకాల సహాయ ,సహకారాలు అందించి ప్రత్యేక కోచ్ ను ఏర్పాట్లు చేయుటకు తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తిరుపతయ్య,శ్రీనివాస్,అజయ్ కుమార్,మోహన్,మరియు గ్రామస్థులు, బాల్ రెడ్డి,రవి, కథలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్, ఏకగ్రీవ ఎన్నిక:





(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,04)

నారాయణపేట జిల్లా కేంద్రంలో ని cబంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్c నారాయణపేట జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అన్సార్ హుస్సేన్ మరియు ఎన్నికల అధికారిగా సీనియర్ అడ్వైజర్ చంద్రశేఖర్ , మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు బాబు నాయక్ , వ్యవహరించారు . నారాయణపేట జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా ఈడ్గి రవి గౌడ్ , ప్రధాన కార్యదర్శిగా వైడి గుప్తా, కోశాధికారిగా మహమ్మద్ యాసిన్, లీగల్ అడ్వైజర్ గా ఈ సతీష్ గౌడ్, మెడికల్ అడ్వైజర్ గా నర్సింగ్ రావు, వైస్ ప్రెసిడెంట్ గా జి. సతీష్ , దుబ్బ ఆంజనేయులు , జి నీలప్ప , ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహమ్మద్ అన్వర్ హుస్సేన్ , మీడియా సెల్ ఇన్చార్జిగా విఠోబ, ఎన్నికయ్యారు అని ఆదివారం (అక్షర కలం) నారాయణపేట జిల్లా ప్రతినిధి కి ఒక ప్రకటనలో తెలిపారు.

# సర్పంచి ,వార్డు మెంబర్లకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం :

**- ముదిరాజ్ మండల నాయకులు కానుగంటి నారాయణ :**

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,04).

పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఆదివారం నంది ఫంక్షన్ హాల్ లో స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన ధన్వాడ, మరికల్ మండల ముదిరాజ్ సర్పంచ్, వార్డు సభ్యులకు, మరికల్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ విషయమై ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ, ముదిరాజులు స్థానిక ఎన్నికలతో పాటు రాబోయే ఎన్నికల్లో కూడా తమ సత్తాను చాటి విజయం సాధించాలని అభిప్రాయపడ్డారు. ముదిరాజులు విద్యా, రాజకీయం, తదితర అంశాలలో ముందుండి విజయం సాధించాలని కోరారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా కలిసికట్టుగా ఒకరికొకరు సహాయం చేసుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో మరికల్ మండల ముదిరాజ్ నాయకులు కానుగంటి నారాయణ,సురిటి చంద్రశేఖర్, పెంట మీది నర్సింలు, పటేన్ శ్రీను, నర్సింలు నాయుడు, గౌని శ్రీనివాసులు, పి. రామకృష్ణ, పోలెమెని రమేష్, సురిటి బన్నీ,టైలర్ మొగులప్ప, పి. ఆనంద్ కుమార్, రవికిరణ్,అడిగోని శేఖర్ , సహదేవ్, పెంట మీది రాఘవేందర్, ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, పెద్ద విజయ్, కోళ్ల వెంకటేష్, లక్ష్మ గారి ఆంజనేయులు ముదిరాజ్,, గాదం మల్లేష్, తదితర నాయకులు , యువకులు పాల్గొన్నారు.



# పంటల మార్పిడితో అధిక ప్రయోజనాలు

**- రైతులు నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి...సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్**







(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,04)

రైతులు నూతన పద్ధతిలో వ్యవసాయం చేయాలని, పంటల మార్పిడితో అధిక లాభాలు పొందవచ్చని జాయింట్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/ పీఎండీడీ కే వై సెంట్రల్ జోనల్ అధికారి రమణ్ కుమార్ తెలిపారు. రెండు రోజుల నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి పీఎండీడీ కే వై కమిటీ సభ్యులతో సమీక్ష చేసిన విషయం విదితమే. రెండో రోజు ఆదివారం సెంట్రల్ జోనల్ అధికారి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మరికల్ మండల కేంద్రాన్ని సందర్శించారు. గ్రామ రైతు శరణప్పకు చెందిన ఆముదం పంట, టమాట తోటను ఆయన పరిశీలించారు. పంట కోత అయిన తర్వాత గడ్డిని తొలగించేందుకు నిప్పు పెట్టడంతో పొలం నల్లగా మారడం గమనించిన ఆయన పొలాల్లో నిప్పు పెట్టరాదనీ సూచించారు. ఆ ప్రాంత రైతులతో ముఖాముఖి నిర్వహించారు. గత 40 ఏళ్ల క్రితం మన పెద్దలు ఒకే పద్దతిలో వ్యవసాయం చేసేవారని, అప్పట్లో వ్యవసాయ అధికారులు ఉండేవారు కాదని, అప్పుడు ఒకే పద్ధతిలో వ్యవసాయం చేసేవారని ఆయన తెలిపారు. కాలానుగుణంగా ప్రస్తుతం క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పర్యటించి పంటల మార్పిడి, వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త కొత్త మార్పుల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోందని, అందుకు అనుగుణంగా రైతులు క్రాఫ్ డైవర్షన్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో కేవలం తినడానికి సరిపడా పంట పండిస్తే చాలు అనే విధంగా వ్యవసాయం చేసే వారని, కానీ ఇప్పుడు ఉత్పత్తి పెంచేలా చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన తెలిపారు. మారిన లైఫ్ స్టైల్ తో పాటు మనం మారాలి అన్నారు. ఏటేటా జనాభా పెరుగుతోందని, కానీ భూమి పెరగడం లేదు కదా అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పథకాలను వినియోగించుకుని వ్యవసాయ ఉప్పాదకతను, పశు పాలన, డైరీ ఫామ్ ను పెంచుకోవాలన్నారు. దేశంలోని దాదాపు 700 పైబడి ఉన్న జిల్లాలలో జాతీయ స్థాయిలో సర్వేచేసి వ్యవసాయ ఉత్పాదకత, వ్యవసాయ అనుబంధ రంగాలలో వెనుక బడిన 100 జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో నారాయణపేట జిల్లాను కూడా ఎంపిక చేశారని, అన్ని శాఖల సహకారంతో ఉత్పత్తినీ పెంచి క్రెడిట్ సౌలభ్యం కల్పించాలన్నదే పథకం ఉద్దేశం అని ఆయన తెలిపారు. ఇదంతా కేవలం అధికారులు కార్యాలయంలో కూర్చుని చేయలేమని, వ్యవసాయ విస్తీర్ణ అధికారి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరూ సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, అందుకే కేంద్రం నుంచి క్షేత్రస్థాయిలో పర్యవేక్షంచేందుకు తాను వచ్చానని సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రతిసారి వరి, పత్తి సాగు చేయకుండా ఆముదం, కందులు, కూరగాయలు సాగు చేస్తున్న మరికల్ రైతు శరణప్పను ఈ సందర్భంగా నోడల్ అధికారి అభినందించారు. ఒకే రకమైన పంటలు పండించడం ద్వారా నేలల్లో సారవంతం తగ్గుతుందని, పంటల మార్పిడి అవశ్యకత ఉందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలపాలని ఆయన కోరగా పలువురు రైతులు మరికల్ లో వ్యవసాయ మార్కెట్ యార్డు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని, కోయిల్ సాగర్ కాల్వల నీటిని తమ పంట పొలాలకు మళ్లించాలని, పత్తి కొనుగోలులో ప్రాధాన్యత ఇవ్వాలని, ధాన్యం అరబెట్టేందుకు ఫ్లాట్ ఫామ్ లు ఏర్పాటు చేయాలని నోడల్ అధికారికి విన్నవించారు. స్పందించిన ఆయన సీసీఐ కేంద్ర మేనేజర్ తో అక్కడి నుంచే ఫోన్ లో మాట్లాడి పత్తి కొనుగోళ్లలో జిల్లా రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో పత్తి పంట హార్వెస్టింగ్ కోసం కూలీలను నియమించాలని ఓ రైతు కోరగా, అది జాతీయ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. పీఎండీడీకేవై బేస్ లైన్ డాటా ప్రస్తుత స్టేటస్ ప్రకారం కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. అలాగే జిల్లాలో డైరీ ఫామ్ ను, ఫౌల్ట్రీ, గొర్రెల షెడ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డిని ఆదేశించారు. జిల్లాకు చెందిన రైతుల మొబైల్ ఫోన్లలో వాతావరణ మార్పులు, వ్యవసాయ పంట ఉత్పత్తుల ధరలను తెలిపే యాప్ లను ఏఈఓలు డౌన్ లోడ్ చేసి ఇవ్వాలని సూచించారు. అనంతరం మరికల్ కు చెందిన దండు నారాయణ రెడ్డి కి చెందిన 28 ఎకరాల పొలంలో సాగు చేసిన వరి, శ్రీ గంధం, ఎర్ర చందనం, మామిడి, నిమ్మ తోట, ఫామ్ ఫౌండ్ ను పరిశీలించారు. మండలానికి ఒక పెద్ద రైతు ఇలా మల్టీ పర్పస్ పద్ధతిలో వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందని, చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆయన అదేశించారు. ఆ తర్వాత మరికల్ సమీపంలోని కన్మనూరు శివారులో గల గౌరు మోహన్ రెడ్డి కి చెందిన పొలంలో సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటను సెంట్రల్ నోడల్ అధికారి పరిశీలించారు. జిల్లాలోని నర్వ, మరికల్ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగు అధికంగా ఉందని హార్టికల్చర్ అధికారి సాయిబాబా తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటల సాగును చూసిన సెంట్రల్ నోడల్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగతా రైతులు కూడా మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకుని వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ( ఎఫ్ఏసీ) ఉమాశంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వికారాబాద్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డు అధికారి షణ్ముఖ చారి, ఎల్డీఎం విజయకుమార్, డిపివో సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ రామ్ కోటి, గ్రామ సర్పంచి గూప చెన్నయ్య, ఉపసర్పంచి ఎండీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కు వినతి



ఆత్మకూరు (ఎం)అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల పరిధిలోని రాఘవపురం గ్రామ సర్పంచ్ ఎరుకల యతీశ్వర్, పాలక వర్గం వివిధ పార్టీల నాయకులు సుమారుగా 40 మంది కలిసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నివాసం కు వెళ్లి కలవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్య ఎన్నో ఏండ్ల నుండి పల్లెర్ల గ్రామం నుండి రాఘుపురం గ్రామం మీదిగా దుప్పెల్లి స్టేజి వరకు డాంబర్ రోడ్డు లేక అనేక ప్రమాదాలు జరగడం, వర్షాలు పడితే రైతులకు రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఇట్టి సమస్య ప్రధాన సమస్యగా చూపిస్తూ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి అంద చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్, ఉపసర్పంచ్ ఎండి.ముని, తుమ్మలగూడెం మచ్చగిరి, కూరేళ్ళ మహేష్,ముషం శ్రీనివాస్,బట్టు సౌజన్య తిరుమలేష్,తుమ్మలగూడెం మానస భరత్,కూరపాటి అరుణ, మర్రిపెల్లి సతీష్, కొంపెల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# లారీ కింద పడి ఇద్దరు మృతి



వలిగొండ అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నర్సాపురం గ్రామం వద్ద ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన లారీ బైక్ ను ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే మోత్కూరు మండలానికి సంబంధించిన దత్తప్ప గూడెం గ్రామస్తుడైన వ్యక్తి కుక్కల సాయి, దాచారం గ్రామస్తుడైన వ్యక్తి బోళ్ళ దీక్షత్ ఉదయం న లేచి భువనగిరికి బయలుదేరగా నర్సాపురం గ్రామం వద్ద లారీ ఢీకొనడంతో అక్కడికక్కడ మృతి చెందారు.

# మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి సేవలు చిరస్మరణీయం

## సాయి యాదాద్రి సేవాశ్రమం అధ్యక్షులు

## దెబ్బడి అశోక్, ప్రధాన కార్యదర్శి జే వై శెట్టి

యాదాద్రి భువనగిరి అక్షరకలం

తన స్వంత వ్యవసాయ భూమిలోని ఒక ఎకరం స్థలంలో సుమారు కోటి రూపాయల ఖర్చుతో భవనం నిర్మాణం చేసి, ప్రభుత్వం తరపున నడిపించే వృద్ధాశ్రమానికి దానం చేసిన మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి సేవలు ఎల్లకాలం నిలిచిపోతాయని శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమం అధ్యక్షులు దెబ్బడి అశోక్, ప్రధాన కార్యదర్శి జే. వై శెట్టి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో జరిగిన మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి సంస్మరణ సభలో వారు మాట్లాడారు. మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పెద్ద కొండూరు గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి, పెరిగి ప్రభుత్వ ఉపాద్యాయులుగా సేవలందించి, ఉద్యోగ విరమణ తర్వాత గ్రామంలో ఒక వృద్ధాశ్రమం ను నిర్మించి సీనియర్ సిటిజన్ లకు సేవాకార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకోవడం హర్షణీయమని వారన్నారు. ఈ సంస్మరణ సభలో సత్యనారాయణ రెడ్డి పెద్ద కుమార్తె కల్పన మాట్లాడుతూ మా తండ్రిగారైన సత్యనారాయణ రెడ్డి సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని కోరారు. తన తండ్రి గారైన సత్యనారాయణ రెడ్డి నెలకొల్పిన వృద్ధాశ్రమం పలువురు కి సేవలందించే విధంగా సహకారం



అందించాలని ఆమె కోరారు. ఈ సంస్మరణ సభలో ఆశ్రమ వ్యవస్థాపకులు మేరెడ్డి జానకమ్మ, శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమం గౌరవ సలహాదారులు నేరెళ్ళఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ కోటేశ్వరరావు, అర్గనైజర్ మహేష్, యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, జిల్లా డైరెక్టర్స్ కొడారి వెంకటేష్, జంపాల అంజయ్య, మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి చిన్న కూతురు వినీత, పెద్దలు పాటి యాదిరెడ్డి, కళ్ళెం బాల్ రెడ్డి, డాక్టర్ రాజా సుధాకర్, మాదగోని బిక్షపతి గౌడ్, ఆశ్రమ దాతలు, రిటైర్డ్ ఉద్యోగులు, ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారుల కోసమే సంసద్ ఖేల్ మహోత్సవ్

చిట్యాల : అక్షర కలం

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడలలో ప్రతి ఒక్కరు పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కాస వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగంబర్షిత్ రెడ్డి అన్నారు నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో చిట్యాల బిజెపి అధ్యక్షుడు గుండాల నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్లమెంటు స్థాయి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమానికి ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖేల్ మహోత్సవం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను



గుర్తించి వారిని ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు దీంతోపాటు క్రీడల వల్ల దేశ నిర్మాణానికి ఈ క్రీడోత్సవం దోహదపడుతుందని అన్నారు. అంతేకాకుండా క్రీడల ద్వారా యువతకు క్రమశిక్షణ, శారీరక మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది అని అన్నారు , ఈ క్రీడోత్సవం లో నకిరేకల్ నియోజకవర్గంలోని ఉన్న గ్రామీణ ప్రాంతాలలో యువత ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## డంపింగ్ యార్డ్ వెంటనే తీసివేయాలి -- బిజెపి నాయకులు కాసం వెంకటేశ్వర్లు, నాగం వర్షిత్ రెడ్డి

చిట్యాల మున్సిపాలిటీ లో ఒకటో వార్డు అయినా శివనేనిగూడెం లో ఉన్న డంపింగ్ యార్డ్ సందర్శించి డంపింగ్ యార్డ్ వెంటనే తీసివేయాలని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డంపింగ్ యార్డ్ ద్వారా శివనేనిగూడెం లో ఉండే ప్రజలు ఎంతో ఇబ్బందులు, పిల్లలు వృద్ధులు శ్వాస కోస వ్యాధులతో ఇబ్బందిపడి అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ ను తరలించక పోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు నకిరేకటి మౌగులయ్య మండల వెంకన్న మాస శ్రీనివాస్ కంబాల పల్లి సతీష్ చికిలం మెట్ల అశోక్ కన్నె బోయన మహాలింగం కూరెళ్ల శ్రీనివాస్ పల్లె వెంకన్న రుద్రవరం లింగ స్వామి సంజయ్ దాస్ కందటి చంద్ర రెడ్డి కన్నె బోయన మురళి నకిరేకల్ నియోజకవర్గం లోని అన్ని మండలం అధ్యక్షులు నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు

# నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు

## ప్రజల సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## సమ్మక్క సారలమ్మ జాతరకు రూ.1 కోటితో

## నూతన బిటి రోడ్డు

## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 04 అక్షర కలం

పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు రూ.1 కోటి రూపాయల నిధులతో నూతన తారు రోడ్డు నిర్మాణానికి ఆదివారం రోజున స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.రోడ్ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. హనుమంతునిపేట గ్రామంలో సమ్మక్క సారలమ్మ



జాతరకు వెళ్ళే భక్తుల సౌకర్యార్థం రూ.1 కోటి నిధులను వెచ్చించి నూతనంగా తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. రైతులు పంటల మార్పిడి పై శ్రద్ధచూపాలన్నారు. అలాగే రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. దీనివల్ల పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలను వేసేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఈ పంట వల్ల సుదీర్ఘకాలం లాభాలు వస్తాయన్నారు. వచ్చే జూన్ మాసంలో రైతులకు పంటలపై సూచనలు సలహాలు ఇచ్చేందుకు పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులతో సదస్సు నిర్వహించనున్నట్టు చెప్పారు. రైతులకు మేలు చేయడమే ఒక రైతు బిడ్డగా తన ధ్యేయమని ఆయన తెలిపారు.ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని టేలెంట్ ప్రాంతం నుండి కాలువ నీరు ప్రాంత రైతులకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని రైతులు పండించిన పంట అనంతరం కొయ్య కాలును కాల్చ వద్దని తద్వారా భూమిలో ఉన్న సారవంతం కోల్పోతా మని తెలిపారు. నియోజకవర్గంలోని కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసేందుకు ఉపాధి హామీ పథకం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గతంలో తాను సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చినప్పుడు ప్రజల కోరిక మేరకు బీటీ రోడ్డుల నిర్మాణానికి హామీ ఇచ్చానని ఆ హామీ నెరవేర్చడానికి కోట్ల రూపాయల నిధులతో మీ ముందుకు వచ్చానని తెలిపారు. అలాగే రోడ్లపై కేజీ వీల్స్ నడపకుండా చూడాలని రైతులను కోరారు. రోడ్డు నిర్మాణానికి ఇరు ప్రక్కల ఉన్న రైతులు 33 ఫిట్ల రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న మంత్రులు పొంగులేటి, సీతక్క..ప్రత్యేక మొక్కలు

తాడ్వాయి జనవరి 4 అక్షర కలం

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారాలమ్మ లను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క ఆదివారం దర్శించుకున్నారు. ముందు గా పూజరుల సంప్రదాయం గా డోలు వైయిద్యాలతో ఘనంగా గద్దెల వద్దకు స్వాగతం పలికారు. అనంతరం తల్లులకు ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ అధికారులు మంత్రుల కు సన్మానించి,లడ్డు ప్రసాదాలు



అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ రెగా కళ్యాణి, గ్రంథాలయం చైర్మన్ రవి చందర్, కలెక్టర్ దివాకర్ టీ ఎస్, డి ఎస్ పి రవీందర్, సీఐ దయాకర్, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్,ఉపాధ్యకులు ఇప్ప నాగేశ్వరావు,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్, తహసీల్దార్ సురేష్ బాబు,మాజీ సర్పంచ్ ఈర్ప సునీల్,జలుపు అనంత రెడ్డి,మాజీ ఎం పి టీ సి బత్తిని రాజు,సిద్దబోయిన జగ్గారావు, కిరణ్, కాకా సారయ్య,పూజారి రానా రమేష్,పీరీల వెంకన్న,నార్లపూర్,లింగాల సర్పంచ్లు రవీందర్, కృష్ణ ,ఎస్ ఐ లు పాల్గొన్నారు.

# జాతర పనుల్లో అలసత్వంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం

## 12 తేదీకల్లా అన్ని పనులన్ని పూర్తి చేయాలని ఆదేశం

## 18 న సి ఎం మేడారం రాక

తాడ్వాయి జనవరి 4 అక్షర కలం

ములుగు జిల్లా మేడారం జాతర ఏర్పాట్లలో నెమ్మదితనం, నిర్లక్ష్యం కనిపిస్తున్న నేపథ్యంలో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఆదివారం అధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఘాటుగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, శాఖాధికారులు పనులపై సరైన దృష్టి పెట్టకపోవడాన్ని మంత్రి తీవ్రంగా తప్పుపట్టారు. పనులు పూర్తి చేయకుండా కారణాలు చెప్పడం మానేయండి. ఎవరు కాంట్రాక్టర్లు ఎవరు బాధ్యత వహిస్తారు ఎప్పుడు పూర్తి చేస్తారు చెప్పండి!అంటూ మంత్రి ఒక్కొక్కరినీ నిలదీశారు. 12వ తేదీ లోపు అన్ని ప్రధాన పనులు పూర్తి కావాలని, లేకపోతే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులు ఆలస్యానికి బాధ్యులైన వారిపై సస్పెన్షన్, రికవరీ సహా కఠిన చర్యలుంటాయని స్పష్టం చేశారు.విద్యుత్, ఆర్ అండ్ బీ, ఐటీడీఏ సహా అన్ని శాఖల పనుల పురోగతిపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతర అంటే చిన్న కార్యక్రమం కాదు ఇది రాష్ట్ర గౌరవం. 18వ తేదీ సీఎం పర్యటనకు ముందే అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉండాలి. 15 నుండి డెకరేషన్ పనులు మొదలై జాతర కాలమంతా మెరిసేలా ఉండాలి" అని స్పష్టం చేశారు.జాతర కాలంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా విద్యుత్, నీరు, శానిటేషన్ వంటి అన్ని సౌకర్యాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. 4000 మందితో శానిటేషన్ సిబ్బందిని రంగంలోకి దించాలని సూచించారు. మేడారం ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా జరిగే ఈ వేడుకలో ప్రభుత్వం ప్రతిష్టకు భంగం కలగకుండా అధికారులు పూర్తిగా అలర్ట్‌గా పనిచేయాలని మంత్రి హెచ్చరించారు.



## భక్తి గానం, కోలాటం,తో అలరించిన సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు





**అక్షర కలం/భద్రాచలం**

భద్రాచలం పట్టణంలో తాతగుడి సెంటర్ ప్రాంతంలో గల ప్రసిద్ధ శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం లో నూట ఇరవై రెండో వ రాపత్తు ఉత్సవముభక్తివైభవంగానిర్వహించబడింది. వైకుంఠవాసిని బోనాల శోభనాద్రమ్మ స్మృతికైంకర్యముగాగోవి ందమండములో ఈరాపత్తుఉత్సవ ాన్నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీభద్రాచలంసీతారామ చంద్రమహాప్రభువు దేవస్థానం శ్రీరంగనాథుని అలంకారంలోభక్తులకుదివ్యదర్శనమిచ్చారు. స్వామివారి అలంకారం, ప్రత్యేక సేవలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పవిత్ర ఉత్సవాలలో సరస్వతి శిశు మందిర్, భద్రాచలం పాఠశాల విద్యార్థులు పాల్గొని భక్తి సంగీతం, కోలాట ప్రదర్శనలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు మధుర స్వరాలతో భక్తి గీతాలు ఆలపిస్తూ, లయబద్ధమైన కోలాట అడుగులతోస్వామివారికిసేవలందించారు. చిన్నారుల స్వచ్ఛమైన గానం, శ్రద్ధాభక్తులతో చేసిన ప్రదర్శన ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక పరవశంతో నింపింది. ఈ ప్రదర్శన వెనుక సరస్వతి శిశు మందిర్పాఠశాలప్రధా ోపాధ్యాయులు గీతామాతాజీ,మార్గదర్శకత్వంలో విద్యార్థులుపొందినసంస్కారవంతమైన విద్య స్పష్టంగా కనిపించింది. చదువుతోపాటుభారతీయసంస్కృతి, సంప్రదాయాలు, సంగీతం, భక్తి వంటి విలువలను సమపాళ్లలో అలవర్చుకుంటూపిల్లలనుతీర్చిదిద్దడమే శిశు మందిర్ విద్యా విధానానికి ప్రధాన లక్ష్యంగా నిలుస్తోంది.నేటి తరంలో పిల్లలు ఆధునికవినోదాలకు పరిమితమవుతున్న సమయంలో, ఇలాంటి ఆధ్యాత్మికఉసాంస్కృతిక కార్యక్రమాల్లో సరస్వతి శిశు మందిర్ విద్యార్థులభాగస్వామ్యంసమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని భక్తులు అభిప్రాయపడ్డారు. నూట ఇరవై రెండో రాపత్తు ఉత్సవాలు భక్తి, సంగీతం, సంప్రదాయాల సమ్మేళనంగా జరిగాయి.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన: తల్లాడ ఎస్సై




**అక్షరకలం/ ఖమ్మం ప్రతినిధి:**

రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా తల్లాడ పోలీసుల ఆధ్వర్యంలో తల్లాడలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో జనవరి 1 నుంచి 31 వరకు ప్రభుత్వం రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ వాడకం, త్రిపుల్ రైడింగ్ వంటివి ప్రమాదాలకు కారణాలని హెచ్చరిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్, సిగ్నల్స్, వేగ పరిమితి, సరైన డాక్యుమెంట్లు తప్పనిసరి అని, ప్రతి పౌరుడు నియమాలు పాటించడమే కాకుండా, రోడ్డుపై ఇతరుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.

## రైతులకు ఎసంగి పంటకు సాగు నీరు సాధర్మాట్ ఆనకట్ట నఃన్ది నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్..

**అక్షర కలం నిర్మల్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మేడంపల్లి దగ్గర ఉన్న సధర్మాట్ కెనాల్ ఖానాపూర్,కడం,మండలాల రైపులకు వరప్రదానం ఈ ఆనకట్ట సుమారు 12నుండి 13 వేళా వరకు నీరును అందజేస్తోంది. రైతులు నీరు తో పనులు చేసుకోవడానికి ఈరోజు నీరు ను విడుదల చేసారు. ఈరోజు రైతుల కొరకు నీటిని విడుదల చేస్తున్నామని నీరు ను వారం రోజుల పాటు ఉంటుందని వారం బంధు ఉండును నీటిని పొదుచేయలని ఆరుతడి పంటలు వేసుకోవాలని అందురు వరి పంటలు వేస్తున్నారని అన్నారు సాధర్మాట్ నుండి ప్రత్యేక కెనాల్ ఇవ్వాలని సూచించారని నేను కూడా మీకు హామీ ఇచ్చనని కానీ కొత్త బ్యారేజి నుండి మనకేజ్ నీరు అందే విదంగా గోదావరిలో బండలను పగులగొట్టి సదర్మాట్ నీరు వచ్చే విదంగా అధికారులకు సూచించమని ఎవరు ఆందోలకు గురికవద్దని



అన్నారు.కొందరు.కొందరు మొన్న రైతులకు బోనస్,మరియు ప్రత్యేక కెనాల్ గురించి తప్పుడు సమాచారం ఇస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని సూచించారు. ఎసంగి పంటలు అయిన తరువాత ఖానాపూర్ ,కడం రైతులకు నీరు అందే విదంగా కెనాల్ ప్యాచులని మరమ్మత్తులు చేపడుతామని సదర్మాట్ జుజు. అన్నారు..

# విధి నిర్వహణలో మానవత్వం

## దారి తప్పిన వయోవృద్ధుడికి ఆపద్బాంధవుడిగా మారిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

## 75 ఏళ్ల వయోవృద్ధుడికి అప్పనహస్తం తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడిన జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి





**అక్షరకల/ ఖమ్మం ప్రతినిధి:**

వైరా: ఖమ్మం జిల్లావిధి నిర్వహణలో ఉన్నా మానవత్వాన్ని మరువని వ్యక్తిగా జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వైరా అయ్యప్ప స్వామి గుడి ప్రాంతంలో దారి తప్పి రెండు మూడు రోజులుగా తిరుగుతున్న సుమారు 75 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధుడిని గమనించి, అతడికి తక్షణ వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు.

**టీ కొట్టు మహిళ సమాచారరౌ వెంటనే స్పందన**

వైరా వెళ్తున్న సమయంలో అక్కడి కిరాణా షాపు నిర్వాహకులు దారి తప్పి తిరుగుతున్న వయోవృద్ధుడి పరిస్థితిని డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. సమాచారం అందగానే ఆలస్యం చేయకుండా వయోవృద్ధుడి వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.ఆ వయోవృద్ధుడు కనీసం మాట్లాడలేని స్థితిలో, తీవ్ర నీరసంతో ఉన్నట్లు గమనించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్, పరిస్థితి విషమంగా ఉందని అర్థం చేసుకుని వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.

**108 సిబ్బంది అనూహ్య స్పందన.**

సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతి వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్ వచ్చేలోపు, అలాగే అంబులెన్స్‌లో కూడా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్వయంగా ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించడం విశేషం.

**గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలింపు**

వయోవృద్ధుడిని తక్షణమే ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ గారికి ఫోన్ ద్వారా పూర్తి ఆరోగ్య వివరాలు తెలియజేశారు.
సూపరింటెండెంట్ అలర్ట్తో మెరుగైన వైద్యం
డాక్టర్ నరేందర్ వెంటనే స్పందించి ఆస్పత్రి సిబ్బందిని అలర్ట్ చేశారు. వారి టీమ్ డాక్టర్లతో సమన్వయం చేసుకుని వయోవృద్ధుడికి తక్షణం మెరుగైన వైద్యం అందించారు.ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.

**పోలీస్ శాఖకు సమాచారరౌ వివరాల సేకరణ**

వయోవృద్ధుడు ఎక్కడి నుంచి వచ్చాడు, కుటుంబ సభ్యులు ఎవరు అనే విషయాలపై తెలుసుకునేందుకు పోలీస్ డిపార్ట్మెంట్‌కు సమాచారం ఇచ్చి, ఆస్పత్రి సిబ్బందితో కలిసి వివరాలు సేకరించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

**ప్రజల ప్రశంసలు**

గతంలో కూడా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాని , ఆయా సందర్భాల్లో అనారోగ్య కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న వారికి గాని , తన వంతుగా సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించేవారు... ఇలా విధి నిర్వహణతో పాటు మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ చర్యపై ప్రజలు, వైద్య వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి."ఇలాంటి అధికారులే సమాజానికి ఆదర్శం" అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సంపద కోసమే వెనుజులాపై దాడి

## -అమెరికా వైఖరిపై దేశ వ్యాప్త నిరసనలు

## -కార్పొరేట్ల కోసమే ఎన్ఆర్ జిఈఎస్ లో మార్పు

## -సభకు వెళ్లకపోతే రాజీనామా చేయాల్సిందే

## -18న చారిత్రిక సభ

## -మీడియా సమావేశంలో సిపిఐ నేత నారాయణ




**అక్షరకలం/ ప్రతినిధి:ఖమ్మం :**

సంపద కోసమే అమెరికా వెనుజులా పై దాడి చేసిందని ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వాలపై ట్రంప్ దాడి చేయటాన్ని యావత్ ప్రజలు ఖండించాలని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాఎం కె.నారాయణ కోరారు. మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు పస లేనివని వెనుజులాలోని ఆయిల్ సంపదను తమ వశం చేసుకునేందుకే ట్రంప్ వెనుజులా అధ్యక్షున్ని, ఆయన భార్యను బంధీలుగా చేశారన్నారు. ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ వెనుజులాలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వం ఉందని చర్చించే అవకాశం ఉన్నా ఆ పని చేయకుండా ట్రంప్ ప్రపంచ పోలీస్ గా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. గతంలో అణు ఆయుధాల పేరు చెప్పి ఇరాక్పై దాడి చేసి సద్దాం హుస్సేనన్ను చంపేశారని ఆ తర్వాత అణు ఆయుధాల గురించి ఎందుకు వెల్లడించడం లేదని నారాయణ ప్రశ్నించారు. వెనుజులాపై దాడి భారత దేశానికి నష్టమని దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఆయిల్ ఎగుమతిని అడ్డంపెట్టుకుని భవిష్యత్తులో అమెరికా ఒత్తిడి తెచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజాస్వామ్య దేశాలపై విదేశీ శక్తులు దాడి చేసే హక్కు లేదన్నారు. బిజెపి, గాంధీ, నెహ్రూలను చరిత్ర నుండి చెరిపివేయాలని చూస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే కమ్యూనిస్టులు పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్పు చేయడం వెనక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. గాంధీజీని భౌతికంగా చంపేసిన సంఘ్ పరివార్ అనుకూలురు ఇప్పుడు గాంధీ పేరు మార్చారన్నారు. 40 కుటుంబాల కోసం 28 లక్షల కోట్ల రూపాయల రాయితీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం 85 కోట్ల మందికి 10 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు జంకుతుందని ఆయన తెలిపారు. 40 శాతం రాష్ట్రాలు భరించడం సాధ్యం కాదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు ఎత్తేశాయని తెలిపారు. జిఎస్టి రూపంలో దోపిడీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎన్ఆర్ఈజిఎస్ పథకం మార్పును ఉపసంహరించుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు సమర్ధింపుతో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని దెబిరించడం సరికాదని నిధుల కోసం డిమాండ్ చేయాలన్నారు. మూసీనది కలుషితంపై వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిపిఐ ఆందోళన చేసిందని మూసీ ప్రక్షళన ఇండ్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. శాసన సభను బైకాట్ చేసిన వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను చర్చించకుండా వేతనాలు పొందటం ఎలా సాధ్యమవుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంచాయతీ తగదని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించాలని కోరారు. పోలవరం, బసకచర్ల సాధ్యం కాదని చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ల గురుశిష్యుల కథ ముగిసిందన్నారు. తెలంగాణకు ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామాలను వదిలివేయాలని దీని వల్ల రెండు రాష్ట్రాలకు నష్టం లేదన్నారు.

**జనవరి 18న చారిత్రిక సభ :**

జనవరి 18న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా చారిత్రిక సభ జరుగుతుందని నారాయణ తెలిపారు. లక్షలాది మందితో జరిగే ఈ సభలో దేశ విదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారని 15 రోజుల పాటు ప్రచార కార్యక్రమాల్లో భాగంగా సభలు, సమావేశాలు, సదస్సులు జరుగుతాయన్నారు. కమ్యూనిస్టులు పురోగమించక తప్పదని మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. కమ్యూనిస్టులను అంతం చేయడం, సిద్ధాంతాన్ని కనుమరుగు చేయడం ఎవరి తరం కాదన్నారు. మతోన్మాదులకు కమ్యూనిస్టులంటే భయమని నారాయణ తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే భూ పంపిణీ జరిగిందని, ప్రజలకు సంక్షమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7న భద్రాద్రి కొత్తగూడెం వస్తున్న కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు.

**అక్షర కలం / ఇల్లెందు.**

ఈనెల 7న భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొంటున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బి ఆర్, ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రేగా కాంతారావు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన, పోరాడి ఓడిన సర్పంచులకు, వార్డు నంబర్ల సన్మాన కార్యక్రమానికి ది. 07/01/2026 న భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు కొత్తగూడెం వస్తున్నారని, కల్వకుంట్ల



తారక రామారావు జిల్లా పర్యటన విజయవంతం చేయవలసిందిగా అయన నియోజవర్గ ఇన్చార్జిలను నాయకులను ఆయన కోరారు. కార్యక్రమంలో ఇల్లందు నియోజక ఇంచార్జ్ ఉ ఇల్లందు మాజీ శాసనసభ్యులుబానోత్ హరిప్రియ నాయక్ బిఆర్ఎస్ వ్యవస్థపాక సభ్యులు దిండిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఎం. డి. జబ్బార్, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబి, మండల అధ్యక్షులు శీలం రమేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షులు నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత,ఉద్యమ నాయకులు అజ్మీరా భావుసింగ్, సూర్నపాక సత్యనారాయణ, ఆదూరి రవి, సీనియర్ నాయకులు కడగంచి వీరస్వామి,మునిగంటి శివ, లలిత్ పాసి, ఉపేందర్, పాలడుగు రాజశేఖర్ . గోల్డ్ ఇమ్రాన్, ఫైనాన్స్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## రవాణా మాసోత్సవాలులో- ఆర్టిఏ బోర్డు మెంబర్ గజ్జెల్లి వెంకన్న, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత.. మెడికల్ క్యాంప్ ప్రారంభం








అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా మాసోత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్లకు హెల్త్ జనరల్ , చెకప్ లు కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది . దాంట్లో భాగంగా సుమారు 150 మంది డ్రైవర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , సుమలత , రవిచందర్ , స్పార్టకస్ ప్రముఖ డాక్టర్లు గౌతమ్ నరేష్ , మాదిరాజు అశోక్ , ఆర్టీఏ స్టాఫ్ రవి , సీతారాములు , సునీల్ , హరి , విజయలక్ష్మి , కానిస్టేబుల్ రమేష్ , సరిత , హోంగార్డ్స్ పాషా , ఖాదర్ , బాబు , ప్రభాకర్ , సురేష్ , ఆటో యూనియన్ నాయకులు జిల్లా ఉపేందర్ , కార్ ట్రావెల్స్ అసోసియేషన్ నాయకులు సిటీ ట్రావెల్ ప్రభాకర్ , శ్యామ్ ట్రావెల్స్ శ్యామ్ , కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నాయకులు మధు , కార్ యాక్టింగ్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు వనం వీరభద్రం , సాగర్ , నరేష్ రెడ్డి , ఆటో యూనియన్ నాయకులు పూర్ణ గౌడ్ , ఉపేందర్ , నరసయ్య , లక్ష్మణ్ మరియు డ్రైవర్లు నాయకులు పాల్గొన్నారు .

## ఎంపీ వద్దిరాజుకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

అక్షర కలం/ ఖమ్మంప్రతినిధి:



నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడి అశోక్,బీసీ సంఘం నాయకులు బొల్లోజు నరేంద్రాచారి,కొంతం శరత్,వద్దిరాజు అఖిల్ తదితరులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.బీఆర్ఎస్ నాయకులు కే.ఎస్.రాజు పటేల్ (దుబ్బాక), ఎన్.సత్యానంద్ (కొత్తగూడెం),జీ.శ్రీనివాస్ (సంగారెడ్డి),ఇల్లందు నెహ్రూనగర్ కు చెందిన బానోత్ సంతోష్,బానోత్ సంపత్,ఇనుగుర్తి మండలం కోమటిపల్లి వాస్తవ్యుడు ఇస్లావత్ సుధాకర్ తదితరులు ఎంపీ రవిచంద్రను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.అలాగే, హైదరాబాద్ లో ఆర్కిటెక్చర్-ఇంటీరియర్ డిజైనింగ్ స్టూడియో నేటివ్ కంపెనీ వ్యవస్థాపకులు శీలపురెడ్డి అశ్రేషరెడ్డి, శీలపురెడ్డి శ్రీకాంత్ రెడ్డిలు ఎంపీ వద్దిరాజును కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

## నూతన సర్పంచిని సన్మానించిన ఫాదర్ రేవరెడ్. ఎం. ఆశీర్వాదం

అక్షర కలం/బూర్గంపాడు

బూర్గంపాడు గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతన విజయం పొంది సర్పంచ్ గా ఎన్నికైనందున. శ్రీ మందా.నాగరాజు ని. స్థానిక గౌతమీపురం కాలనీ లో గల గుడ్ సమారిటన్ ఎవంజలికల్ లూథరన్ చర్చ్ సభ్యులఘనంగాసన్మానించారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సర్పంచ్ కుటుంబ సభ్యులకు మిఠాయితో నోరు తీపి చేసి మీరు ప్రజలకు ఎంతో మంచి చేస్తారని భావించి ప్రజలు ఎన్నుకున్న వ్యక్తి మంద నాగరాజు ప్రజల మన్నలను పొందుతూ ఇంకా ఉన్నత శిఖరాలు అవరోదించాలని కోరుతున్నాము ప్రజల అవసరాల నిమిత్తము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారాని భావిస్తూ. పాస్టర్. రెవరెండ్. ఎం. ఆశీర్వాదం గారు ప్రార్థన చేసి ఆశీర్వదించి ఉన్నారు మరియు సంఘ సభ్యులు. సంఘ పెద్దలు అభినందలు తెలియజేసియున్నారు



# పేదలకు మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు...






### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### ఆర్థిక ఇబ్బందులు ఉన్న అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తున్నాం

### ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





అక్షర కలం/ ఖమ్మం/ఏదులాపురం:

పేదలకు మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో గత రెండు సంవత్సరాలలో 56 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు, ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి టెంపుల్ సిటీలో 33 లక్షల 90 వేల రూపాయలతో, చిన్న తండాలో 20 లక్షల 33 వేల రూపాయలతో, సూర్యనగర్ లో 24 లక్షల 87 వేల రూపాయలతో, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో 24 లక్షల 87 వేల రూపాయిలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాల కాలంలో 14 కోట్ల రూపాయలతో వివిధ మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన, సంక్షమ కార్యక్రమాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.పెద్దతండాలో నూతనంగా నివాసం ఉంటున్న ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని, ఇండ్లపై నుంచి విద్యుత్ తీగల తరలింపు పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఏదులాపురం పాత గ్రామ పంచాయతీలో అభివృద్ధి కోసం 56 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో గతంలో వచ్చిన వరదలు దృష్ట్యా ప్రభుత్వం నష్టపోయిన కుటుంబాలకు కొంత సహాయం చేశామని భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 580 కోట్ల రూపాయలతో మున్నేరు నదికి రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన రాబోయే వర్షాకాలం నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం రాబోయే 10 రోజులలో కాలనీలో అవసరమైన మరమ్మత్తు పనులు కూడా చేపడతామని అన్నారు.సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పేదల గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, గురుకులాల్లో విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కమీషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని, సీసీ రోడ్లు, డ్రైయిన్ ప్రతి వార్డులో కల్పించేందుకు చర్యలు చేపడుతూ పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గుర్రాలపాడు తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు సునావత్ భారతి నిర్మించుకున్న ఇంటి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి డబ్బులు జమ అయినది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరుచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ సర్పంచ్ గా గెలిచిన నెలలోపే సర్పంచ్ పాయం లలిత బోరుకు విద్యుత్, మోటర్ ఏర్పాటు.

అక్షర కలం / ఇల్లందు.



ఇల్లందు మండలంలోని ఇందిరా నగర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థినిగా గెలిచిన పాయం లలిత తన జిపిలో ఎప్పటినుండో పెండింగ్ లో ఉన్న బోరుకు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము సహకారంతో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య నిధులనుండి విద్యుత్ మీటర్ ను ఆదివారం అమర్చడంతో పుష్కలమైన నీళ్లు విడుదలతున్నాయి. పాయం లలిత సర్పంచ్ గ గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన మొదటి నెలలోనే ఇందిరానగర్ జి పి కి మంచి నీటి సౌకర్యం కల్పించడం పట్ల ఆ వార్డు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆశీస్సులతో ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము సహకారంతో ఇందిరానగర్ గ్రామపంచాయతీ అభివృద్ధిని కావలసిన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఇందిరానగర్ సర్పంచ్ పాయం లలిత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బి.ఆదిత్య, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకాటి భార్గవ్, వార్డు పెద్దలు సిహెచ్. వెంకటేశ్వర్లు, మర్సకట్ల వెంకన్న,జరుపుల బిక్కు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలోఎంవిఐ, వెంకట పుల్లయ్య, కి సన్మానం

అక్షర కలం/భద్రాచలం



భద్రాద్రి జిల్లా భద్రాచలం మండలం రవాణా శాఖ యూనిట్ అధికారి సంఘం వెంకట పుల్లయ్య ని బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ బూర్గంపహాడ్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 259/2025) అధ్యక్షుడు యడారి శివరామకృష్ణ, సెక్రటరీ కేసుపాక రాజు, మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, మిఠాయితో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య, మాట్లాడుతూ ముందుగా ప్రెస్ క్లబ్ కు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అధ్యక్షులు, సెక్రటరీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ నూతన సంవత్సరం మీకు మీ క్లబ్ సభ్యులకు ఎంతో ఉత్సాహాన్ని ఆనందాన్ని అందించాలని, అదేవిధంగా మీరు ఎన్నుకున్న వృత్తిలో మీ లక్ష్యలను అధిరోహించాలని, ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా సమాజంలో పూర్తిస్థాయి బాధ్యతలు విలేకరులే పోషించాలని, ప్రభుత్వ ఫలాలను పేద ప్రజలకు అందేలా చూడాలని, ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడాలని, వార్తాపరంగా ప్రజలను చైతన్య పరచాలని తెలియపరచి, మీకు మీ కుటుంబాలకు మంచి జరగాలని కోరుకుంటూ మరి ఒకసారి బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఆర్. వెంకటేశ్వర్లు (వెంకట్), బాబాజీ, రాజేష్, హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షల వెల్లువ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పాలేరు నియోజకవర్గ పర్యటన నిమిత్తం ఆదివారం హెలికాప్టర్‌లో విచ్చేసిన మంత్రికి ఐడీవోసీలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ సాదర స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడంతో హెలిపాడ్ పరిసరాలు సందడిగా మారాయి.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955